www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | గురువారం 27, నవంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 186 | పేజీలు: 08 | వెల: 5/

## లోటుపాట్లు లేకుండా ఎన్నికలు



హైదరాబాద్,నవంబర్ 26(వార్త వేదిక సూర్య): గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని దిశానిర్దేశం చేశారు. కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గురువారం నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియతో పాటు, భద్రత, పోలింగ్ ఏర్పాట్లపై ఎస్ఈసీ చర్చించారు. ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. అదనపు డీజీ మహేష్ భగవత్, పంచాయతీ రాజ్ డైరెక్టర్ సృజన తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# భయాన్ని బలహీనపరుస్తున్నారు

## పదేపదే రాయితీలు ఇవ్వడమేంటి?

- రాయితీలు ఇవ్వడం సరికాదు
- ట్రాఫిక్ క్రమశిక్షణరాహిత్యాన్ని పెంచుతుంది
- ట్రాఫిక్ చలాన్ల డిస్కౌంట్లపై హైకోర్టు ఆగ్రహం




హైదరాబాద్,నవంబర్25(వార్త వేదిక సూర్య): ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రభుత్వం ఈ మధ్య వాహనాల రకాన్ని బట్టి.. 75 నుంచి 25 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తున్న విషయం తెలిసిందే. పేరుకుపోయిన పెండింగ్ చలాన్ల బకాయిలను రికవరీ చేసుకు నేందుకు.. ప్రభుత్వం అప్పుడప్పుడు డిస్కౌంట్లు ఇస్తుంటుంది. ఇలా డిస్కౌంట్లు ఇవ్వడం వల్ల చట్టపరమైన పరిణామాల పట్ల ప్రజల్లో ఉన్న భయం, గౌరవం బలహీనపడతాయని హైకోర్టు వ్యాఖ్యానించింది. ముఖ్యంగా.. రాయితీలు ట్రాఫిక్ క్రమశిక్షణారాహిత్యాన్ని మరింత పెంచుతాయని, ప్రజలు నిబంధనలను ఉల్లంఘించినా ఏదో ఒక దశలో రాయితీ లభిస్తుందనే

మిగతా 2లో..

## ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారం

- హాజరైన మంత్రులు, ప్రముఖులు



హైదరాబాద్,నవంబర్25(వార్త వేదిక సూర్య): తెలంగాణలో ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల హాడావిడి మొదలైంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు రిజర్వేషన్ ల అంశం మీద వాయిదా పడ్డ ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎట్టకేలకు తెలంగాణ ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశ డిసెంబర్ 11 న పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఆ తర్వాత డిసెంబర్ 14, మూడో దశలో డిసెంబర్ 17న ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎన్నికలు జరిగిన రోజు మధ్యాహ్నం తర్వాత ఎన్నికల అధికారులు రిజల్ట్ ను ప్రకటిస్తారు.మరోవైపు సర్పంచ్ ఎన్నికలపై ఇప్పటికే కేటీఆర్ కాంగ్రెస్ పై పంచ్ లు వేశారు. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ బీసీలను మోసం చేసిందంటూ ట్వీట్ చేశారు. మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో సర్పంచ్ ఎన్నికలపై కూడా అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి. మరోవైపు ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో 25 వేల భారీ మెజార్టీతో గెలిచిన నవీన్ యాదవ్ ఈ రోజు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు.

మిగతా 2లో..



## జీఎంఆర్ ఏరోపార్క్‌లో సఫ్రాన్ సెంటర్

- వర్చువల్‌గా ప్రారంభించిన మోడీ
- అభినందనలు తెలియచేసిన సిఎం రేవంత్



హైదరాబాద్,నవంబర్ 26: తెలంగాణపై నమ్మకంతో హైదరాబాద్‌ను ఎంచుకున్న సఫ్రాన్‌కు సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. శంషాబాద్ సమీపంలోని జీఎంఆర్ ఏరోపార్క్ లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ సంస్థ సఫ్రాన నెలకొల్పుతున్న సెంటర్‌ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కొత్త సదుపాయం ఏరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ వృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఇది భారతదేశంలో రాజూఫ్రా ఇంజిన్‌ల మొట్టమొదటి మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ (వీ=హా)సెంటర్ అని తెలిపారు. రూ.1,300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ స్థానిక ఎంఎస్ఎంఈలకు, ఇంజనీరింగ్ కంపెనీలకు కొత్త వ్యాపార అవకాశాలను కల్పిస్తుందన్నారు. ఇవాళ సఫ్రాన్‌కు చెందిన ఎమ్88 మిలిటరీ ఇంజిన్ ఎమ్ఆర్‌వోకు కూడా శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. ఈ ఎమ్ఆర్‌వో భారత వైమానిక దళం, భారత నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్.. భారతదేశంలోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్ అని పేర్కొన్నారు.

మిగతా 2లో..




## నేనూ కాలుష్య బాధితుడినే..

- ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన

న్యూఢిల్లీ,నవంబర్ 26: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుడంతో.. తానూ బాధితుడినేనని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం గంటపాటు వాకింగ్‌కు వెళ్లడంతో తనకు శ్వాస సంబంధిత సమస్యలు ఎదురైనట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విచారణలను వర్చువల్ మోడ్ కు మార్చడానికి బార్ అసోసియేషన్ అంగీకరిస్తే.. కోర్టు ఏకరీతి నియమాన్ని రూపొందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత రెండు వారాలుగా వాయు నాణ్యత సూచీ

మిగతా 2లో..



## జనాభా లెక్కలకు భిన్నంగా రిజర్వేషన్లు


- హైకోర్టులో కేసు దాఖలు

హైదరాబాద్,నవంబర్ 26(వార్త వేదిక సూర్య): తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ నేపథ్యంలో పంచాయతీ

మిగతా 2లో..

## నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణాలా?

- విచ్చలవిడిగా మద్యం దుకాణాల ఏర్పాటు
- ఇలాగైతే రాష్టానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుంది
- తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు



హైదరాబాద్,నవంబర్26(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇదే పరిస్థితి కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేసింది. నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. వివరాల్లోకి వెళ్తే.. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యనారాయణ కాలనీలో నివాసాల

మిగతా 2లో..




## దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యం

- కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం
- దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా అడుగులు
- అరుదైన ఖనిజాల కోసం ప్రత్యేక చర్యలు
- 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం
- రెండు కీలక రైల్వే ప్రాజెక్టులకూ గ్రీన్ సిగ్నల్
- కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ,నవంబర్26(వార్త వేదిక సూర్య): ేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా కేంద్ర కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఒకేసారి నాలుగు ప్రధాన నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడం అత్యంత ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది మోదీ సర్కార్. అలాగే మహారాష్ట్ర-గుజరాత్ ప్రజలకు ప్రత్యేక బహుమతులు సహా మొత్తం రూ. 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయాలను ప్రకటించారు. అరుదైన భూమి అయస్కాంతాలతో పాటు, ప్రభుత్వం రెండు కీలక రైల్వే ప్రాజెక్టులను కూడా ఆమోదించింది.

మిగతా 2లో..

# అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం

- చైనా మాటలు ఎన్నటికీ లెక్కచేయం
- అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘించింది
- చైనా రెచ్చగొట్టే ప్రకటన మానుకోవాలి
- చైనా ఇకనైనా తన తీరును మార్చుకోవాలి
- భవిష్యత్తులో దీనికి పరిణామాలు తప్పవు
- విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి వెల్లడి





న్యూఢిల్లీ,నవంబర్26(వార్త వేదిక సూర్య): దాదాపు 5 ఏళ్ల తరువాత భారత్, చైనా మధ్య సంబంధాలు కుదట పడుతున్నాయని భావిస్తున్న తరుణంలో మరో వివాదం మొదలైంది. అరుణాచల్ ప్రదేశ్ గురించి చైనా చేసిన రెచ్చగొట్టే ప్రకటనపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ చైనాకు సమాధానమిస్తూ.. అరుణాచల్ ప్రదేశ్ భారతదేశంలో అంతర్భాగమని, విడదీయరాని భాగమని అన్నారు. చైనా చేసే ఏ ప్రకటన కూడా ఈ వాస్తవాన్ని మార్చలేదని స్పష్టం చేశారు.అరుణాచల్ ప్రదేశ్ కు చెందిన ఒక భారత పౌరుడిని ఏకపక్షంగా నిర్బంధించినందుకు సంబంధించి చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ చేసిన ప్రకటనలు చూశాం. ఆమెకు చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్ ఉంది. షాంఘై అంతర్జాతీయ విమానాశ్రయం నుండి జపాన్‌కు తన తదుపరి ప్రయాణం చేయాల్సి ఉంది. నిర్బంధం సమస్యను చైనాతో గట్టిగా లేవనెత్తాం. అంతర్జాతీయ విమాన ప్రయాణాన్ని నియంత్రించే అనేక నిబంధనలను ఉల్లంఘించిన వారి చర్యపై చైనా అధికారులు ఇంకా మాకు క్లారిటీ ఇవ్వలేదు" అని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.చైనా అధికారుల చర్యలు

మిగతా 2లో..

## పాకిస్తాన్ జైల్లో ఇమ్రాన్ ఖాన్ హత్య..!!

- ఆఫ్ఘన్ మీడియా సంచలన ప్రకటన
- ఆరోపణలను ఖండించిన పాకిస్తాన్



న్యూఢిల్లీ,నవంబర్26(వార్త వేదిక సూర్య): పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి, పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్‌ను అడియాలా జైలులో 'రహస్యంగా' చంపేశారని అఫ్ఘాన్ మీడియా ప్రకటించింది. అయితే, పాకిస్తాన్ ప్రభుత్వం, సైనిక అధికారులు ఈ ఆరోపణలను ఖండించారు. ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారని చెబుతోంది. ఆఫ్ఘన్ మీడియా చేసిన ప్రచారంతో రావల్పిండిలోని అడియాలా జైలు వద్ద వేలాది మంది పీటీఐ కార్యకర్తలు

మిగతా 2లో..

### నేటితో ముగియనున్న జేఈఈ మెయిన్

## తొలి విడత రిజిస్ట్రేషన్లు




న్యూఢిల్లీ,నవంబర్26(వార్త వేదిక సూర్య): దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీల్లో 2026-27 విద్యా సంవత్సరంలో బీటెక్, బీఆర్క్ సీట్ల భర్తీకి నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ జేఈఈ (మెయిన్-2026 తొలి విడత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు నేటితో ముగియనున్నాయి. నవంబర్ 27 రాత్రి 9 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అదేరోజు రాత్రి 11:50 గంటల్లోగా ఆన్‌లైన్ ఫీజు చెల్లింపులకు అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తుల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే డిసెంబర్ 1 నుంచి 2వ తేదీ రాత్రి 11.50 వరకు సవరించుకునేందుకు అవకాశం కల్పించింది. ఈ మేరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రకటించింది.

మిగతా 2లో..

## ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి ప్రారంభం

- విద్యార్థుల వివరాల్లో పొరపాట్ల సవరణకు బోర్డు కొత్త మార్గదర్శకాలు
- 30 వరకు నామినల్ రోల్స్‌లో తప్పులు సరిచేసుకునే అవకాశం
- తల్లిదండ్రులకు మెసేజ్‌లు పంపనున్న ఇంటర్ బోర్డు
- విద్యార్థులకు అలర్ట్.. బోర్డు కొత్త మార్గదర్శకాలు..!



హైదరాబాద్,నవంబర్26(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఇంటర్ బోర్డు పరీక్షల పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో, ప్రతీ సంవత్సరం పరీక్ష ఫీజు చెల్లింపు సమయంలో

మిగతా 2లో..

SCAN ME

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

అదే విధంగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ నవీన్ యావత్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంకు మంత్రులు శ్రీధర్ బాబు, అజరుద్దీన్ తో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, వీహెచ్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపొందారు. ఎన్నికల అధికారులు నవీన్ యాదవ్ గెలుపుని అధికారికంగా ప్రకటించారు. మరోవైపు.. తనపై ఎంత చెడుగా ప్రచారం చేసిన కూడా భారీ మెజార్టీతో గెలపించిన ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. జూబ్లిహిల్స్ నియోజక వర్గంను రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని నవీన్ యాదవ్ చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పటికే నవీన్ యాదవ్ ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దల ఆశీర్వాదం కూడా తీసుకున్నారు.

# పదేపదే రాయితీలు ఇవ్వడమేంటి?

(మొదటి పేజీ తరువాయి)

భావన పెరిగే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది. ఈ-చలానా వ్యవస్థలో మార్పులు చేసి, ఉల్లంఘన వివరాలను స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించింది. ఇంటిగ్రేటెడ్ ఈ-చలానా వ్యవస్థను సవాల్ చేస్తూ హైదరాబాద్ తార్నాకకు చెందిన వి. రాఘవేంద్రచారి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ విచారించారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదిస్తూ.. ట్రిపుల్ రైడింగ్‌కు 1988 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 128 రెడ్‌విత్ 177 ప్రకారం.. రూ. 100 నుంచి రూ. 300 మాత్రమే జరిమానా విధించాలి. కానీ దీనికి విరుద్ధంగా 2019 నిబంధన ప్రకారం.. రూ. 1000 విధిస్తున్నారని.. ఇది చెల్లదని వాదించారు. 2019లో సవరణ నిబంధనలను తెలంగాణ ప్రభుత్వం అన్వయించుకోక పోవడంతో.. 1988 నిబంధనల ప్రకారమే చలానా జారీచేయాల్సి ఉందన్నారు ప్రభుత్వ న్యాయవాది మహేశ్ రాజె తమ వాదనలు వినిపించారు. మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 200 కింద ట్రాఫిక్ ఉల్లంఘనలనేవి జరిమానా విధించదగ్గ నేరాలని తెలిపారు. అందుకు సంబంధించిన జరిమానాల వివరాలను వెల్లడిస్తూ ప్రభుత్వం 2007 జీవో 54 జారీ చేసిందని హైకోర్టుకు తెలిపారు. హైకోర్టు సూచనల మేరకు ప్రభుత్వం జరిమానాను పెంచుతూ 2011లో ఉత్తర్వులు జారీ చేసిందని.. ప్రస్తుత చలానా వ్యవస్థలో నిబంధనలన్నీ పొందుపర్చ డానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. ట్రాఫిక్ ఉల్లంఘన జరిగినప్పుడు అది ఏ చట్టంలోని ఏ సెక్షన్ కింద ఉల్లంఘనగా పరిగణించ బడిందనే వివరాలను చలానా జారీ సమయంలో స్పష్టంగా పొందుపరచగలిగే వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు తీసుకున్న చర్యలు, వ్యవస్థ అభివృద్ధి ఏ దశలో ఉందో సమగ్ర నివేదికను డిసెంబర్ 9వ తేదీలోగా సమర్పించాలని హైకోర్టు హోంశాఖను ఆదేశించింది. ఈ సాంకేతిక మెరుగుదల కేంద్ర మోటారు వాహన నిబంధన 167 ప్రకారం తప్పనిసరి అని న్యాయమూర్తి గుర్తు చేశారు.

# నేనూ కాలుష్య బాధితుడినే..

(మొదటి పేజీ తరువాయి)

(ఏక్యూఐ)లు దారుణంగా పడిపోతుండడం.. తీవ్ర కాలుష్యం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తుండడంతో 60 ఏళ్లు పైబడిన న్యాయవాదులు వ్యక్తిగతంగా కోర్టుకు రావడానికి బదులుగా వర్చువల్ విధానంలో విచారణకు హాజరు కావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది విజ్ఞప్తి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సైతం రాకేష్ ద్వివేది వ్యాఖ్యలతో ఏకీభవించారు. 60 ఏళ్ల వయసులో తాము వాయు కాలుష్యంతో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీంతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. తాను కూడా ఇబ్బంది పడుతున్నానన్నారు. జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లతో ధర్మాసనం రెండు వారాల క్రితమే దిల్లీ కాలుష్యంపై న్యాయవాదులను హెచ్చరించింది. పరిస్థితులు తీవ్రంగా ఉన్నప్పుడు న్యాయవాదులు స్వయంగా కోర్టుకు హాజరు కానవసరం లేదని.. వర్చువల్ హియరింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని లాయర్లకు సూచించింది. ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తితో చర్చిస్తామని తెలిపింది. దేశ రాజధాని దిల్లీలో వాయు నాణ్యత సూచీ తీవ్రంగా పడిపోతుండడంతో పర్యావరణ శాఖ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. దిల్లీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో విధులకు హాజరయ్యే సిబ్బందిలో 50శాతం మంది ఇంటి నుంచే పనిచేయాలని, మిగిలిన సగం మంది మాత్రమే కార్యాలయాలకు రావాలని ఆదేశించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం-1986లోని సెక్షన్ 5 నిబంధన ప్రకారం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపింది. నగరంలో వాహనాల రాకపోకలను తగ్గించే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 50శాతం మందికి 'వర్క్ ఫ్రం హోం' నిబంధనను అన్ని సంస్థలూ పాటించాల్సిందేనని స్పష్టం చేసింది.

# జనాభా లెక్కలకు భిన్నంగా రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్లపై పలువురు గ్రామస్తులు బుధవారం హైకోర్టును ఆశ్రయించారు. బీసీ జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించలేదంటూ ఒకరు పిటిషన్ వేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ తిమ్మనోనిపల్లి రిజర్వేషన్లపై మరో పిటిషన్ దాఖలైంది. వార్డులన్నింటిని ఎస్సీ, ఎస్టీలకే కేటాయించారంటూ ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీల కంటే బీసీల జనాభా అధికంగా ఉందంటూ ఇంకో పిటిషనర్ ఆరోపించారు. సంగారెడ్డి జిల్లాలో పలు గ్రామాల్లో సరైన రిజర్వేషన్ల పాటించడం లేదంటూ ఆంధోల్ మండలం రామసానిపల్లికి చెందిన మాజీ సర్పంచు ఆగమయ్య పిటిషన్ దాఖలు చేశారు. రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీఓ 46 తీసుకొచ్చిందని పిటిషనర్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 613 గ్రామ పంచాయతీలు ఉన్నాయని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కానీ బీసీలకు 117 సర్పంచు స్థానాలనే రిజర్వు చేశారని చెప్పారు. సంగారెడ్డి జిల్లాలో బీసీ రిజర్వేషన్లు 19 శాతమే ఉందని పిటిషనర్ న్యాయవాది వెల్లడించారు. సంగారెడ్డి కలెక్టర్ జారీ చేసిన గెజిట్‌ను రద్దు చేసి మళ్లీ రిజర్వు చేసేలా ఆదేశించాలని కోర్టును పిటిషనర్ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 17శాతం రిజర్వేషన్లు వస్తున్నాయని పిటిషనర్ పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ 46కు ఈ రిజర్వేషన్లు విరుద్ధంగా ఉన్నాయని మరో పిటిషనర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ పిటిషన్లను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవిదేవి బుధవారం విచారణ చేపట్టారు. తదపరి విచారణను రేపటికి అంటే.. గురువారానికి వాయిదా వేశారు.

# నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణాలా?

(మొదటి పేజీ తరువాయి)

మధ్య కొత్తగా మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ స్థానికులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. మద్యం దుకాణాల నియంత్రణపై తమకు పూర్తి అధికారాలు లేనప్పటికీ, ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునే వరకు తాము ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టం చేసింది. కనీసం రహదారిపైకి మద్యం దుకాణాలు కనిపించకుండా ఏర్పాటు చేయాలన్న ఆదేశాలను కూడా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరణ ఇవ్వాలని నాగారం మున్సిపల్, ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు సదరు మద్యం దుకాణం యజమానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# మొరాయించిన గూగుల్ మీట్..

## దేశవ్యాప్తంగా నిలిచిపోయిన సేవలు

**న్యూఢిల్లీ,నవంబర్26(వార్త వేదిక సూర్య):** ప్రముఖ వీడియో కాన్ఫరెన్సింగ్ ప్లాట్‌ఫాం గూగుల్ మీట్‌లో బుధవారం మధ్యాహ్నం నుంచి తీవ్ర అంతరాయం ఏర్పడింది. దేశవ్యాప్తంగా వేలాది మంది వినియోగదారులు ఆన్‌లైన్ సమావేశాల్లో చేరలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లాగిన్ సమస్యలతో పాటు, చాలామందికి "502 ఎర్రర్" అనే సందేశం కనిపిస్తుండటంతో గందరగోళం నెలకొంది. ఔటేజ్ ట్రాకింగ్ వెబ్‌సైట్ 'డౌన్‌డిటెక్టర్' నివేదిక ప్రకారం, సుమారు 65 శాతం మంది యూజర్లు వెబ్‌సైట్‌ను యాక్సెస్ చేయలేకపోతున్నారు. మరో 33 శాతం మంది సర్వర్ కనెక్షన్ సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. ఈ సమస్య ప్రధానంగా భారత్‌లోని వినియోగదారులపై ప్రభావం చూపుతున్నప్పటికీ, ఇతర దేశాల నుంచి కూడా కొందరు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ అంతరాయంపై గూగుల్ స్పందించింది. తమ సర్వీసుల్లో సమస్య తలెత్తినట్లు కంపెనీ స్టేటస్ డ్యాష్‌బోర్డులో నిర్ధారించింది. అయితే, సమస్యకు గల కారణాలు, పరిష్కారానికి పట్టే సమయంపై స్పష్టత ఇవ్వలేదు. ఈ సాంకేతిక లోపం కారణంగా ఆఫీస్ మీటింగ్‌లు, ఆన్‌లైన్ క్లాసులు, ఇతర వర్చువల్ కార్యక్రమాలకు తీవ్ర ఆటంకం కలిగింది. దీంతో చాలామంది ఇతర ప్రత్యామ్నాయ ప్లాట్‌ఫామ్‌ల వైపు చూడాల్సి వచ్చింది.

# దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ముంబై సమీపంలోని బద్లాపూర్-కర్జాత్ లైన్, గుజరాత్‌లోని ద్వారకా లైన్ లకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా కనెక్టివిటీ గురించి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. ఈ ప్రాజెక్టులు లక్షలాది మంది ప్రయాణికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయి. ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. అత్యధిక బడ్జెట్ కలిగిన పూణే మెట్రోకు కేంద్రం రూ. 9,858 కోట్లు గ్రాంట్‌ను అందించనున్నారు. 32 కిలోమీటర్ల కొత్త లైన్ వేయడానికి వీలు కల్పించింది కేంద్రం. ఈ మార్గం ఖరడి నుండి ఖడక్వాస్లా వరకు, నల్ స్టాప్ నుండి మాణిక్ బాగ్ వరకు నడుస్తుంది. ఇది పూణే మెట్రో నెట్‌వర్క్‌ను 100 కిలోమీటర్లకు పైగా విస్తరిస్తుంది. ట్రాఫిక్ జామ్‌లతో ఇబ్బంది పడుతున్న పూణే నివాసితులకు ఇది ఒక పెద్ద ఉపశమనం. భవిష్యత్ సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం అరుదైన భూమి శాశ్వత మాగ్నెట్ పథకాన్ని ఆమోదించింది. దీని కోసం రూ.7,280 కోట్ల బడ్జెట్ కేటాయించింది. భారతదేశంలో హైటెక్ మాగ్నెట్లను తయారు చేయడమే దీని లక్ష్యం. ఈ మాగ్నెట్లను ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తారు. ఈ కొత్త ప్రణాళిక భారతదేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల ఉత్పత్తికి పూర్తి దేశీయ పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. ప్రస్తుతం, ఈ రంగంలో మనం ఇతర దేశాలపై ఆధారపడుతున్నాము. ఈ నిర్ణయం భారతదేశాన్ని స్వావలంబన చేస్తుంది. గుజరాత్ యాత్రికులకు కూడా కేంద్రం శుభవార్త తెలిపింది. ఓఖా నుండి కనాలస్ రైల్వే లైన్‌ను డబుల్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు రూ. 1,457 కోట్లు ఖర్చవుతుంది. 159 కిలోమీటర్ల పొడవైన ఈ లైన్ దేవభూమి ద్వారకకు ప్రయాణించే రైళ్ల సంఖ్యను పెంచుతుంది. ఈ లైన్‌ను రెట్టింపు చేయడం వల్ల సరుకు రవాణా రైళ్లు వేగంగా నడపడానికి వీలు కలుగుతుంది. ఇది ఈ ప్రాంత అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ నాలుగు నిర్ణయాల కోసం ప్రభుత్వం మొత్తం రూ. 19,919 కోట్లు ఖర్చు చేస్తోంది. ఇది ఒకే రోజులో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం. ఇది రైల్వే, మెట్రో ప్రాజెక్టులను పరిగణనలోకి తీసుకుంది కేంద్రం. రేర్ ఎర్త్ పథకం దేశ సాంకేతికతకు కొత్త దిశానిర్దేశం చేస్తుంది. ఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తవుతాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

# నేటితో ముగియనున్న జేఈఈ మెయిన్ తొలి విడత రిజిస్ట్రేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

జేఈఈ మెయిన్ సెషన్ 1 దరఖాస్తు సమయంలో తప్పుగా నమోదుచేసిన వివరాల సవరణకు గడువు ముగిసిన తర్వాత ఎట్టిపరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వరు. ఒక్కసారి మాత్రమే వివరాలు సవరించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తులో అభ్యర్థి మొబైల్ నంబర్, ఈ-మెయిల్, అడ్రస్, ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలు, అభ్యర్థి ఫొటోను మార్చడానికి అవకాశం ఉండదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. అభ్యర్థి పేరు, తండ్రి పేరు,తల్లి పేర్లలో ఏదో ఒకటి మాత్రమే సవరించేందుకు అవకాశం ఇస్తారు. పదో తరగతి, 12వ తరగతి సంబంధిత వివరాలు, పాన్ కార్డు నంబర్, పరీక్ష రాయాలనుకొనే నగరం, మాధ్యమాన్ని మార్చుకొనేందుకు ఛాన్స్ ఉంటుంది. అలాగే అభ్యర్థి పుట్టిన తేదీ, జెండర్, కేటగిరీ, సబ్ కేటగిరీ, సంతకం మార్చుకోవచ్చు. ఆధార్ కాకుండా ఇతర గుర్తింపుతో నమోదు చేసుకున్న అభ్యర్థులకు మాత్రమే తమ గుర్తింపు వివరాలను మార్చడానికి అనుమతి ఉంటుంది. ఆధార్ వివరాలు సవరించుకోవడానికి మాత్రం అవకాశం ఉండదు. ఈ విషయాలను అభ్యర్థులు దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తగా సవరించుకోవల్సి ఉంటుంది. జేఈఈ మెయిన్ మొదటి విడుత పరీక్ష రోజుకు రెండు సెషన్లలో జనవరి 21 నుంచి 30 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఆయా తేదీల్లో ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారు. ఇందులో వచ్చిన స్కోర్ ఆధారంగా ఎన్ఐటీ, ఐఐటీ, జీఎఫ్‌టీఐ వంటి ప్రతిష్ఠాత్మక ఇంజినిరింగ్, ఆర్కిటెక్చర్, ప్లానింగ్ ఇన్‌స్టిట్యూట్లలో ప్రవేశాలు కల్పిస్తారు. జేఈఈ మెయిన్ పరీక్షలను మొత్తం 13 భాషల్లో నిర్వహిస్తుంది. తెలుగు, ఇంగ్లిష్ సహా హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, ఉర్దూ భాషల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. మొదటి సెషన్‌లో పరీక్షలు రాసిన విద్యార్థులు రెండో సెషన్ పరీక్షలు కూడా రాయవచ్చు. రెండింటిలో బెస్ట్ ర్యాంకును అంతిమంగా పరిగణనలోకి తీసుకుంటారు. ఇక జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్షలు ఏప్రిల్‌లో జరగనున్నాయి. పరీక్షకు వారం ముందు అడ్మిట్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జేఈఈ మెయిన్ మొదటి సెషన్ ఫలితాలు ఫిబ్రవరి 12న విడుదలకానున్నాయి.

# పాకిస్తాన్ జైల్లో ఇమ్రాన్ ఖాన్ హత్య..!!

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళనకు దిగారు. అఫ్ఘాన్ న్యూస్ వెబ్‌సైట్ 'అఫ్ఘానిస్తాన్ టైమ్స్' మంగళవారం రాత్రి సంచలన ప్రకటన చేసింది. "పాకిస్తాన్‌లోని విశ్వసనీయ మూలాలు తెలిపిన సమాచారం ప్రకారం, పీటీఐ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్‌ను అడియాలా జైలులో రహస్యంగా చంపేశారు. అతని శవాన్ని జైలు నుంచి బయటకు తరలించారు" అని ఆ వార్తలో పేర్కొన్నారు. ఈ ఆరోపణలు 'కాబుల్ ఫ్రంట్‌లైన్' వంటి ఇతర అఫ్ఘాన్ మీడియా ఔట్‌లెట్లలో కూడా విస్తృతంగా ప్రచారం అయ్యాయి. 'పాకిస్తాన్ సైన్యంలోని రహస్య వ్యక్తులు' ఇచ్చిన సమాచారం అని చెప్పుకున్నారు. కానీ ఎలాంటి ఆధారాలు లేవు. పాకిస్తాన్ అధికారులు ఈ ఆరోపణలను 'తప్పుడు వార్త'గా ఖండించారు. "ఇమ్రాన్ ఖాన్ క్షేమంగా ఉన్నాడని.. అతనికి ఎలాంటి హాని జరగలేదు. ఈ రూమర్‌లు ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించడానికి ఉద్దేశించినవి" అని పాకిస్తాన్ సమాచార మంత్రిత్వ శాఖ అధికారులు ప్రకటించారు. అడియాలా జైలు సూపరింటెండెంట్ కూడా ఖాన్ ఆరోగ్యం బాగుందన్నారు. అతను తన ట్విట్టర్ ఖాతాను కూడా జైలు నుంచి నిర్వహిస్తున్నాడనే ఆరోపణలు తప్పు అని ఇస్లామాబాద్ కోర్టులో సోమవారం స్పష్టం చేశారు. పాకిస్తాన్ మొబైల్ ఆపరేటర్లు కూడా ఈ రూమర్‌లు 'ఫేక్ న్యూస్'గా గుర్తించి, వాటిని అడ్డుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ రూమర్ వల్ల పీటీఐ కార్యకర్తలు మండిపడ్డారు. మంగళవారం అడియాలా జైలు వద్ద వేలాది మంది సమావేశమై, ఖాన్ ఆరోగ్యం గురించి సమాచారం కోరుతూ నిరసనలు చేశారు. ఖాన్ సోదరి అలీమా ఖాన్, డాక్టర్ ఉజ్మా, నూరీన్ నియాజీలు జైలు గేటు వద్ద కూర్చుని ధర్నా చేశారు. అయితే, పోలీసులు వారిని బయటకు తీసుకెళ్లారు. 3 రోజులుగా మిమ్మల్ని ఇమ్రాన్ ఖాన్‌తో కలవనీయకుండా ఆపేశారు. అతనికి ఏమైందో తెలుసుకోవాలి అని అలీమా ఖాన్ మీడియా ముందు డిమాండ్ చేశారు. ఇమ్రాన్ ఖాన్ 2023 ఆగస్టు నుంచి అడియాలా జైలులో ఉన్నారు. అవినీతి, రాష్ట్ర ద్రోహం వంటి 20కి పైగా కేసుల్లో అతనిక శిక్ష విధించారు. గత నెలలో అతను సైనిక అధిపతి అసీమ్ మునీర్‌పై తీవ్రంగా విమర్శించాడు. డెమోక్రసీని చీల్చి, 'అసీమ్ లా'ను రుద్దుతున్నారు" అని ఖాన్ పేరిట జైలు నుంచి ప్రకటన విడుదల చేశారు. అయితే ఈ రూమర్‌ను నమ్మేవాళ్లు ఎక్కువగా ఉన్నారు. ఇమ్రాన్ ఖాన్‌ను బయటకు చూపించాలని డిమాండ్ చేసేవారు పెరుగుతున్నారు.

# ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థుల వ్యక్తిగత వివరాలు, విద్యా సంబంధిత వివరాలు తప్పుగా నమోదు కావడం ఒక పెద్ద సమస్యగా మారుతోంది. పేరు, తండ్రి పేరు, గ్రూపు, మాధ్యమం, భాషా సబ్జెక్టులు వంటి కీలక అంశాల్లో తేడాలు రావడం వల్ల పరీక్ష సమయాన విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటారు. గతంలో పరీక్ష కేంద్రాల్లోనే విద్యార్థులు ఓఎంఆర్ పత్రాల్లో తప్పులు సవరించుకునే అవకాశం ఉండేది. చాలా సందర్భాల్లో తెలుగు స్థానంలో హిందీ ముద్రించబడడం, గ్రూప్ మారడం, తల్లిదండ్రుల పేర్లు తప్పుగా రావడం వంటి సమస్యల్ని అప్పటికప్పుడు సరిచేసుకునే అవకాశం ఉండేది. అయితే ఈసారి పరీక్ష కేంద్రాల్లో అలాంటి అవకాశం ఉండదని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. దీనికి బదులుగా, ఈ విద్యా సంవత్సరం నుంచి పరీక్షలకు ముందుగానే వివరాల సవరణకు అవకాశం కల్పించనుంది. ఇందుకోసం డీఐఈవోలకు మరియు కాలేజీ ప్రిన్సిపాళ్లకు బోర్డు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థికి కాలేజీ ప్రిన్సిపాళ్లు నామినల్ రోల్స్‌ను చూపించి, అందులో ఉన్న అన్ని వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా కాలేజీలకు పిలిపించి వివరాలను క్రాస్ చెక్ చేయించి సంతకాలు తీసుకోవాలని సూచించింది.

ఈ ప్రక్రియ ద్వారా ఓఎంఆర్ పత్రాల్లో వచ్చే పొరపాట్లను ముందుగానే పూర్తిగా నివారించవచ్చని బోర్డు భావిస్తోంది. అంతేకాక, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్ కాలేజీల్లో చదువుతున్న దాదాపు 10 లక్షల మంది విద్యార్థుల తల్లిదండ్రులకు పరీక్షల ఫీజులు, గడువులు, నామినల్ రోల్స్ పరిశీలన, ప్రాక్టికల్స్ షెడ్యూల్ వంటి సమాచారాన్ని ఎస్ఎంఎస్‌ల రూపంలో పంపించాలనే నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పరీక్షల ఫీజు చెల్లించిన విద్యార్థులకు నవంబర్ 30 వరకు తమ నామినల్ రోల్స్‌లో ఉన్న పొరపాట్లను సవరించుకునే అవకాశం కల్పించింది.

ఫీజు గడువు ముగిసిన తరువాత కూడా మరోసారి సవరణ అవకాశం ఇవ్వనున్నట్లు బోర్డు తెలిపింది.

ప్రస్తుతం 92 మంది విద్యార్థులు ఇప్పటికే పరీక్ష ఫీజులు చెల్లించడంతో, వివరాల ధృవీకరణ ప్రక్రియ త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ విధంగా, ఇంటర్ బోర్డు విద్యార్థుల వివరాలను ఖచ్చితంగా సరిచేసుకునే అవకాశం అందించి, పరీక్షల సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను ముందుగానే నివారించడానికి చర్యలు చేపట్టింది.

# జీఎంఆర్ ఏరోపార్క్‌లో సఫ్రాన్ సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో 25 కంటే ఎక్కువ ప్రధాన ప్రపంచ కంపెనీలు, 1,500కి పైగా ఎంఎస్ ఎంఈలు ఉన్నాయన్నారు. తమ ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎంఎస్ఎంఈ విధానం



దేశంలోనే అత్యుత్త మమైన వాటిలో ఒకటిగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్ పార్కులు, సెజ్‌లు ప్రముఖ ప్రపంచ కంపెనీల నుంచి అనేక భారీ పెట్టుబడులను ఆకర్షించాయన్నారు. సఫ్రాన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను తయారీ, పరిశోధన, అభివృద్ధి కోసం ఎంచుకున్నాయని సీఎం తెలిపారు. భారతదేశంలోని ప్రముఖ ఎమ్ఆర్‌వో, ఏరో ఇంజిన్ హబ్‌లలో హైదరాబాద్ ఒకటన్నారు. ఏరోస్పేస్, రక్షణ రంగంలో ఎగుమతులు గత ఏడాది రెట్టింపు అయ్యాయన్నారు. 9 నెలల్లో రూ.30,742 కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి తెలంగాణ ఏరోస్పేస్ అవార్డును పొందిందని గుర్తు చేశారు. ఏరోస్పేస్ పెట్టుబడులను ఆకర్షించడానికి నైపుణ్యం చాలా ముఖ్యమైన ప్రమాణమని చెప్పుకొచ్చారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో తెలంగాణ 100 ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్‌లను (ఐటీఐఎస్) అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసిందని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ విమానాల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణపై దృష్టి పెడుతోందన్నారు. 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని వెల్లడించారు. తమ విజన్‌ను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే తెలంగాణ రైజింగ్ 2047 - గ్లోబల్ సమ్మిట్‌కు అందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు. బెంగళూరు-హైదరాబాద్‌ను డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ పాటు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

# అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం

(మొదటి పేజీ తరువాయి)

తమ దేశ నిబంధనలను కూడా ఉల్లంఘిస్తున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. అన్ని దేశాల పౌరులకు 24 గంటల వరకు వీసా రహిత ప్రయాణానికి అనుమతిస్తుంది. బ్రిటన్‌లో నివసిస్తున్న భారత పౌరురాలు పేమా వాంగ్‌జోమ్ థోంగ్‌డోక్ నవంబర్ 21న లండన్ నుండి జపాన్‌కు వెళుతున్నారు. ఆమె మూడు గంటల పాటు నిర్ణయించిన స్టాప్ ఒక పీడకలగా మారింది. ఇమ్మిగ్రేషన్ అధికారులు ఆమె పాస్‌పోర్ట్‌ను అరుణాచల్ ప్రదేశ్ ఆమె జన్మస్థలం అని రాసి ఉండటం వల్ల చట్టవిరుద్ధమని ప్రకటించారని పేర్కొన్నారు. థోంగ్‌డోక్‌తో జరిగిన సంఘటన గురించి చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడారు. ఆమెపై ఎలాంటి నిర్బంధ చర్యలు, నిర్బంధం లేదా వేధింపులు జరగలేదని పేర్కొన్నారు. చైనా సరిహద్దు తనిఖీ అధికారులు చట్టాలు, నిబంధనల ప్రకారం అన్ని ప్రక్రియలను పూర్తి చేశారు. సంబంధిత వ్యక్తి యొక్క చట్టపరమైన హక్కులు, ప్రయోజనాలను పూర్తిగా రక్షించారని తెలుసుకున్నాం" అన్నారు. థోంగ్‌డోక్‌తో చేసిన ప్రవర్తనపై భారతదేశం (అధికారిక దౌత్య నిరసన)పై చైనా మరోసారి రెచ్చగొట్టే ప్రకటన చేసింది. మావో నింగ్ అరుణాచల్ ప్రదేశ్‌పై చైనా వాదనలను కూడా ప్రస్తావించారు. చైనా వారు జాంగ్‌నాన్ లేదా దక్షిణ టిబెట్ అని ఆ ప్రాంతాన్ని పిలుస్తామని చెప్పారు. "జాంగ్‌నాన్ చైనాలో భాగం. భారతదేశం ద్వారా చట్టవిరుద్ధంగా ఏర్పాటు చేసుకున్న అరుణాచల్ ప్రదేశ్‌ను చైనా ఎప్పుడూ గుర్తించలేదు" మరోసారి చైనా కయ్యానికి కాలు దువ్వుతోంది. అయితే చైనా తీరును భారత ప్రభుత్వం తీవ్రంగా తప్పుపట్టింది. చైనా ఇకనైనా తన తీరును మార్చుకోవాలని, భవిష్యత్తులో దీనికి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.

# హాంగ్‌కాంగ్‌లోని భారీ అగ్ని ప్రమాదం

## 35 అంతస్తుల భవనంలో మంటలు

## 13 మంది దుర్మరణం

**హాంగ్‌కాంగ్,నవంబర్26(వార్త వేదిక సూర్య):** హాంగ్‌కాంగ్‌లోని 35 అంతస్తుల హౌసింగ్ కాంప్లెక్స్‌లో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో 13 మంది మృతి చెందారు. మరికొందరు మంటల్లో చిక్కుకున్నట్లు సమాచారం. సంఘటన స్థలంలోనే తొమ్మిది మంది మరణించగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో నలుగురు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. అగ్ని ప్రమాదం నుంచి బయటపడిన హౌసింగ్ కాంప్లెక్స్‌లోని వందలాది మందిని తాత్కాలిక ఆశ్రయాలకు తరలించారు. థాయ్‌పో జిల్లాలోని ఆకాశహర్మ్యాల్లో బుధవారం మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాప్తి చెంది ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. ఆ నివాస సముదాయంలో సుమారు 2,000 ఇళ్లు ఉన్నాయని, అందులో కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఘటనను 4వ నెంబరు ప్రమాదంగా అధికారులు



ప్రకటించారు. అత్యయిక పరిస్థితి ప్రకటించినప్పుడు భారీస్థాయిలో ఫైరింజన్లు, సిబ్బందిని మోహరించవలసి ఉంటుంది. ఈ నివాస సమదాయంలో దాదాపు 4,800 మంది నివసిస్తున్నారు. 128 అగ్నిమాపక వాహనాలు, 57 అంబులెన్సులను ఘటనా స్థలానికి తరలించారు. మంటల్లో చిక్కుకున్న వారిలో వృద్ధులు అధికంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.




# బి.సిలను మోసం చేసిన కాంగ్రెస్


**రిజర్వేషన్ వాగ్దానాలు తుంగలో తొక్కిన చర్యపై**
**బీఆర్ఎస్ నేత అందె లక్ష్మణ్‌రావు ఆగ్రహం**



**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో 12,735 గ్రామాలకు 42 శాతం బి.సి రిజర్వేషన్ ఇస్తామని పెద్ద పెద్ద హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, కనీసం గతంలో అమల్లో ఉన్న 27 శాతం రిజర్వేషన్‌ను కూడా కొనసాగించకుండా కేవలం 17.08% మాత్రమే బి.సిలకు కేటాయించడం, బి.సిలను వాడుకునే రాజకీయంగా తప్పుదోవ పట్టించే చర్య అని మణికొండ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్‌రావు తీవ్రంగా విమర్శించారు. కామారెడ్డి బి.సి డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన మాటలను నిలబెట్టుకోకుండా, ప్రత్యామ్నాయంగా కేవలం 2,176 గ్రామాలకే రిజర్వేషన్లు కేటాయించడం బి.సిల పట్ల ఘోర అన్యాయమని ఆయన ఆరోపించారు. బి.సిలను "మీ చేతిలో కీలు బొమ్మలు కాదని" హెచ్చరిస్తూ
రాబోయే ఎన్నికల్లో ఐకమత్యంతో కదిలే బి.సిలు కాంగ్రెస్ పార్టీకి గట్టి బుద్ధి చెబుతారని, బి.సిల పట్ల చేసిన మోసానికి కాంగ్రెస్ తప్పక జవాబు చెప్పాల్సి ఉంటుందని అందె లక్ష్మణ్‌రావు ప్రకటించారు.

## కాంగ్రెస్‌లో చేరిన పలువురు బిఆర్ఎస్ నాయకులు

**కోరుట్ల, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** కథలాపూర్ మండలము లోని పలు గ్రామాలలోని బిఆర్ఎస్ నాయకులు బుధవారం రోజు స్థానిక శాసనసభ్యులు



సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కల్లురు రమేష్ యాదవ్, కల్లూరు మల్లేష్ యాదవ్ లు పోతారం గ్రామం నుండి అలాగే ముధం రవి,సిరికొండ గ్రామం నుండి ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కూడా గడవకముందే గత ప్రభుత్వం కంటే మెరుగైన పథకాలను ప్రజలకు అందిస్తూ ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుండటంతో అది చూసిన తాము కూడా ప్రజా ప్రభుత్వంలో చేరి తమ వంతు గా ప్రజలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనన్నతో కలిసి పనిచేసేందుకు గాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లుగా తెలిపారు.

## ర్యాంపులో భాగంగా ఏంఎస్ఎంఈ పాలసీపై అవగాహన సదస్సు

**మోటకొండూరు, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** మోటకొండూర్ మండల కేంద్రం లో జిల్లా పరిశ్రమల కేంద్రం, ర్యాంపులో భాగంగా జిల్లా ఈడీసీ మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ ఏంఎస్ఏంఈ పాలసీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు , కొత్తగా పరిశ్రమలు ప్రారంభించుకొనే




వారికి అదే విధంగా ఉన్న పరిశ్రమలు లేదా బిజినెస్ ను ఈ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి పాలసీలు దానికి సంబంధించిన వివరాలు ఐఎల్ఓ ట్రైనర్ హేమాద్రి వివరించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ రామకృష్ణ బ్యాంకులు ఏ రకంగా లోన్స్ మంజూరి చేస్తాయి ఏ రకంగా ఉపయోగించుకోవాలి బ్యాంకర్స్ యొక్క షరతులు వివిధ అంశాలను కూలంకషంగా వివరించారు..ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ ఆఫీసర్ వంశీ ,తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక ,ఈడీసీ అసిస్టెంట్ మేనేజర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తోటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఆత్మకూరు (ఎం), నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం చిన్ననాటి మిత్రులు పదవ తరగతి క్లాస్ మేట్ ఖప్రాయపల్లి గ్రామనికి చెందిన చింతల సత్యనారాయణ అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులకు జడ్పీ హై స్కూల్ మోత్కూర్ పూర్వ విద్యార్థులు 1990-



91 బ్యాచ్ విద్యార్థులు తోటి స్నేహితునికి అండగా,వారి కుటుంబానికి 51000 రూపాయలు,25కేజీ ల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమం లో క్లాస్ మేట్స్ బీసు భాషా గౌడ్, బద్దం సత్తి రెడ్డి,వేల్పుల కోమిరెల్లి, గడ్డమీది శ్రీను,మొరిగాల రాజయ్య, పోచం రాజు, దోర్నాల మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.





# అడ్డగూడూరు మండలంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**హస్తం గూటికి చేరిన పలువురు బిఆర్ఎస్ నేతలు,కార్యకర్తలు**

**స్థానిక సంస్థల ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ**

**అడ్డగూడూర్, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సమక్షంలో హస్తం గూటికి చేరిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు టిపిసిసి రాష్ట్ర నాయకులు బాలెంల సైదులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు.. అడ్డగూడూరు మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు నేడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాలెంల సైదులు గారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మందుల సామేలు నివాసంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వారికి ఎమ్మెల్యే మందులు సామేలు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వారు సుమారు 100 మంది పార్టీలో జాయిన్ అవుతున్నట్టు తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన మెస్త్రీ మల్లయ్య,ఎలిజల దయాకర్, బోడ రామస్వామి,బోడ సామేల్,జిల్లా ఆంజనేయులు, గూడెప్ యాదగిరి, గుడెపూ బుచ్చయ్య,ఇటికాల సతీష్ తదితర నాయకులు కార్యకర్తలు.
ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్,అడ్డగూడూరు మాజీ సర్పంచులు కూరకుల యాదగిరి,గోలి రామిరెడ్డి,గుత్త వినోద, మహిళా నాయకురాలు గుత్తా వినోద,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మేకల పవన్, సీనియర్ నాయకులు బాలెంల సురేష్,మహిళా నాయకురాలు కందుకూరి అండాలు,తుప్పతి స్వప్న,వెలిజాల రాజమ్మ, డప్పు మల్లేష్, పెరూమండ్ల యాదగిరి,గూదీపు ఎల్లయ్య, డప్పు వెంకన్న,డప్పు పరశు రాములు, అడ్డగూడూరు మండల యువజన కాంగ్రెస్ నాయకులు కందుకూరి నరేష్, బాలెంల మహేందర్,బండ నరేందర్,సకినాల బాలరాజు, పోలేపాక ఉపేందర్ భారీ ఎత్తున మహిళలు నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.





# హిస్టరీ షీటర్ల సంస్కరణ దిశగా రాచకొండ పోలీసుల ముందడుగు

**- రాచకొండ సి.పి.సుధీర్ బాబు**

**ఎల్ బి నగర్, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** సాధారణంగా రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై పోలీసులు నిఘా ఉంచుతారు. ఇందుకు భిన్నంగా వారిని కేవలం ఇంటికే పరిమితం చేయకుండా నూతన సంస్కరణల దిశగా రాచకొండ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. సాంప్రదాయ పర్యవేక్షణకు భిన్నంగా, ఈసారి హిస్టరీ షీటర్లను సామాజిక సేవలోకి/ ప్రజా జీవితంలోకి తీసుకువచ్చారు. పరివర్తనలో మార్పు కలిగిన హిస్టరీ షీటర్‌లను ఎంపిక చేసి.. వారిని ఉప్పల్, ఎల్బీనగర్, ఈసీఐఎల్ వంటి ప్రధాన జంక్షన్లలో ట్రాఫిక్ నిర్వహణలో భాగస్వాములను చేశారు. సమాజ గమనంలో నడవడికలో అనుకోని పరిస్థితుల వల్ల దారి తప్పిన హిస్టరీ షీటర్లు, వాలంటీర్లు, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి వాహనాల రాకపోకలు నియంత్రిస్తూ, ప్రయాణికులను దారి చూపిస్తున్నారు. అందులో భాగంగా కుషాయిగూడ పోలీస్ ఆధ్వర్యంలో చేపట్టిన ట్రాఫిక్ నియంత్రణ మరియు అవగాహన కార్యక్రమంలో స్వచ్ఛందంగా సత్ప్రవర్తన కలిగిన 20 రౌడీషీటర్లు, అలాగే ఉప్పల్ పోలిస్టేషన్ నుండి 20 మంది రౌడీషీటర్లు, ఎల్బీనగర్ పోలిస్టేషన్ నుండి 20 మంది రౌడీషీటర్లు పోలీసులకు సహకరించారు.



గతంలో చేసిన తప్పులు గుర్తున్నాయి. ఇప్పుడు ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం రావడం గర్వంగా ఉంది అని సమాజం తమను తిరస్కరించిన స్థితి నుండి, వారికి సేవ చేసే స్థాయికి రావడం కొత్త జీవితానికి నాంది పలికిందన్నారు. పోలీస్ సర్వైలెన్సు లో ఉన్న మరికొందరిని కూడా ఇలాంటి సంస్కరణాత్మక



కార్యక్రమాల్లో భాగం చేయాలని రాచకొండ పోలీసులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సమాజం మంచి మార్పు దిశగా అడుగులు వేయడమే తమ లక్ష్యమని రాచకొండ సీపీ సుధీర్ బాబు వారికి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాచకొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద, బడుగు వర్గాల కోసం అంబేద్కర్ చేసిన సేవలు అమూల్యం

**- మాజీ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణ రెడ్డి**

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మణికొండ మున్సిపాలిటీ శివాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంలో రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ,.భారత దేశం ప్రపంచంలోనే అత్యున్నతమైన సర్వస్వతంత్ర ప్రజాస్వామ్య దేశమని, దేశానికి దిక్సూచి అయిన భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలు అపారమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. అలాగే రాజ్యాంగం అందించిన సమాన హక్కులు, అవకాశాలు అన్ని కులాలు, మతాలు, ప్రాంతాలకు న్యాయం జరిగేలా చేశాయని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాలు, చట్టసభల్లో మెరుగైన అవకాశాలు లభించేందుకు అంబేద్కర్ చేసిన సవరణలు, చట్టపరమైన మార్పులు కీలకపాత్ర పోషించాయని రామకృష్ణ రెడ్డి అభిప్రాయపడ్డారు.



కార్యక్రమంలో మణికొండ మాజీ సర్పంచ్ యాలాల నరేష్, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు, డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్, గంగాధర్, బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కాల్వ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# భారత రాజ్యాంగం కోట్లాది పీడిత ప్రజల ఆశయాల ప్రతిబింబం

**యాదాద్రి భువనగిరి, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** భారత రాజ్యాంగం అంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనాల రూపకల్పన మాత్రమే కాదు కోట్లాది పీడిత ప్రజల




ఆశయాల ప్రతిబింబం అని వక్తలు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా బుధవారం పట్టణంలో రాజ్యాంగ ర్యాలీ ని తీశారు. వినాయక చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
అనంతరం వక్తలు మాట్లాడుతూ ఈ దేశ వ్యవస్థ నడవడికకే మూలం రాజ్యాంగం అన్నారు.
ప్రపంచ దేశాలే కీర్తించే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని వెయ్యేండ్ల ముందుచూపుతో అన్ని అంశాలను జోడించి మనకు అందించిన భారత రాజ్యాంగ నిర్మాత డా,, బాబాసాహెబ్ అంబేద్కర్కి, రాజ్యాంగ రచనలో తోడ్పాటును అందించిన మహనీయుల ఎందరో వారందరికీ కృతజ్ఞతలు అని అన్నారు. రాజ్యాంగం ఆమోదించబడ్డ ఈరోజును పురస్కరించుకుని రాజ్యాంగం ప్రబోధించిన సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సాంఘీక సమానత్వమే రాజ్యాంగం యొక్క ఆశయమని పేర్కొన్నారు.
రాజ్యాంగ ఫలాలు ప్రజలకు అందించడం పాలకుల కర్తవ్యమని అందుకు ఇకనైనా రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేయాలని పలువురు కోరారు
ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఎండి ఆవేజ్ చిస్తీ, మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబు రావు, బట్టు రామచంద్రయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ బర్రె సుదర్శన్ ,బండారు రవివర్ధన్, ఇటుకల దేవేందర్ మాదిగ ,కనుకుంట్ల రమేష్ కోటి, కర్తల శ్రీనివాస్, పడిగల ప్రదీప్,చిలువేరు రమేష్, దర్గాయి గణేష్ ,నల్ల కృష్ణ ఈరపక నర్సింహ, ఎండిబిఇమ్రాన్, సిర్పంగా సుభాష్ దిరవత్ రాజేష్ నాయక్,,బర్రె ప్రమీల ,బర్రె నరేష్ ,ముత్యాల జలందర్ , ఎండి అతహర్ నగరం శంకర్ ,సిర్పంగా శివలింగం ,కొల్లూరి రాజు,దుబ్బ రామకృష్ణ ,గ్యాస్ చిన్న, బర్రె నగేష్,బొడ్డు కృష్ణ, మెడి కొటేష్, ఎండి లయిక్ అహ్మద్, బాణోత్ వెంకట్ నాయక్, సున్నం లక్ష్మినారాయణ ,బండారు జహంగీర్,నల్ల కృష్ణ,దండు నరేష్ ,శోభన్ బాబు , బొంతల నర్సింహలు తదితరులు పాల్గొన్నారు.





# పంచాయితీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుమిదిని**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని తెలిపారు. బుదవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్‌లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు ఆదేశాలు, సూచలను జారీచెశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు.

పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, పోలింగ్ దశ, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు టి-పోల్ వెబ్ సైట్ లో నవీకరించాలని తెలిపారు. టి-పోల్ వెబ్ సైట్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు.

పోలింగ్ క్రేంద్రాల జాబితా,డిజిటల్ వివరాలను టి పోల్ లో నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో లైట్, పవర్, ర్యాంప్, ఫర్నిచర్, భద్రతను చూసుకోవాలని, 2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని, డిస్ట్రిబ్యుషన్ కేంద్రాలు మండల కేంద్రాలో ఉండాలని, ఒట్ల లెక్కంపు కొరకు స్ట్రాంగ్ రూంలను 3 రోజుల ముందుగా సిద్దం చేసుకోని ఏర్పాట్లను పర్యవేక్షించుకోవాలని సూచించారు.

నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని. పంచాయతీ ఎన్నికలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన,అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయకుండా సెక్షన్ 216 టిపిఆర్ చట్టం కఠినంగా ఆమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమిషనర్ సూచించారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.

ఎం.సి.సి అమలులో నిర్వహించే తనిఖీల లో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలని వివరాలు ఆ రసీదు లో ఉండాలని అన్నారు.

ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఎలక్షన్ కమీషనర్ కు వివరిస్తూ మొదటి దశ ఎన్నికల నిర్వహణ సాఫీగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు పునచరణ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. నామినేషన్ ప్రక్రియకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి బృందాలను నియమించడం జరిగిందని , మొదటి విడత నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పూర్తి సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు నోడల్ ఆఫీసర్ లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

# మహానగరంతోపాటు మహేశ్వరం అభివృద్ధి: కిచ్చన్న గారి లక్ష్మా రెడ్డి

- పురపాలికల విలీనంతో సమగ్ర అభివృద్ధి పట్టణ ప్రణాళిక
- త్వరలో డివిజన్ల పునర్విభజన, సర్కిల్, జోనల్ ఆఫీసుల ఏర్పాటు కందుకూర్, మహేశ్వరం మండలాలకు ఫ్యూచర్ సిటీ మణిహారం
- నవంబర్ 26, 2008 ముంబై దాడుల మృతులకు నివాళి



**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):** గ్రేటర్ హైదరాబాద్ లో మహేశ్వరం నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలు, రెండు కార్పొరేషన్లు విలీనం చేయటం హర్షనీయమని కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో మెట్రో నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ లో శివారు గ్రామాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు కలపటం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని కేఎల్ఆర్ చెప్పారు.

గతంలోనే చెప్పిన కె ఎల్ ఆర్, తుక్కుగూడ, జల్ పల్లి మున్సిపాలిటీలు, బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్లను గ్రేటర్ లో విలీనం చేయనున్నట్లు కాంగ్రెస్ శ్రేణులకు కొద్ది నెలల క్రితమే సంకేతం ఇచ్చారు. ఇప్పుడు అదే నిజం అయింది. ఓ ఆర్ ఆర్ లోపల ఉన్న 27 పురపాలికలను జిహెచ్ఎంసి లో అంతర్భాగం చేయటం వల్ల పట్టణ ప్రణాళిక ద్వారా అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందుతాయని లక్ష్మారెడ్డి, తెలిపారు.

కందుకూరు, మహేశ్వరం మండలాలకు ఫ్యూచర్ సిటీ మణిహారంగా నిలవనుందని ఆనందం వ్యక్తం చేశారు.

గ్రేటర్ హైదరాబాద్ శివారు మున్సిపాలిటీల విలీనంతో మినీ తెలంగాణగా మారనుంది. త్వరలోనే డివిజన్ల పునర్విభజన జరిగితే జనాభా ప్రతిపాదికన, దామాషా ప్రకారం రిజర్వేషన్లు, సీట్ల కేటాయింపు ఉంటుందని కిచ్చెన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

దేశంలోనే అతిపెద్ద మహానగరంగా గ్రేటర్ హైదరాబాద్ కీర్తికెక్కనుంది. విస్తరణతో దాదాపు 2 కోట్ల జనాభాకు పాలన సౌలభ్యం, నగరవాసులకు మెరుగైన మౌలిక వసతుల కల్పన జరుగుతుందని కెఎల్ఆర్,అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో విలీన పురపాలకలు శరవేగంగా అభివృద్ధి దిశలో పయనిస్తాయని తెలిపారు. 2008 నవంబర్ 26 ముంబై దాడుల్లో 166 మంది అసువులుబాయగా... అనేక మంది గాయపడ్డారు. మృతి చెందిన వారికి నివాళి అర్పించారు, నాటి మారణహొమానికి సరిగ్గా నేటికి 17ఏళ్లు పూర్తయింది.

# మహనీయులను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి

**- ఎమ్మెల్యే సామేల్**


**మోత్కూరు, నవంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అతిపెద్దదని రాజ్యాంగ రచనలో భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కుల, మతాలతీతంగా సామాజిక న్యాయం పాటించి మహనీయులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కోరారు. బుధవారం నాడు భారత రాజ్యాంగం 76వ,దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలోనిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల పాలనలో 40 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని గుర్తించి వర్గీకరణను అమలు చేశారని , అదేవిధంగా బీసీ కులగణన ను చేపట్టారని గుర్తు చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే విధంగా శతవిధాలుగా కృషి చేశారని పేర్కొన్నారు. ఇటీవల ఆకాల మరణించిన అందెశ్రీ పాడెను రేవంత్ రెడ్డి కన్న కుమారుని లాగా పాడేను మోశారని, రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు వ్యక్తిగా నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. సి.ఎం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి, అవిశెట్టి అవిలి మల్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచం జగన్, ఎస్సీ సెల్ నాయకులు మెంట నగేష్, కూరెళ్ళ శ్రీరాములు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఇంచార్జి ఎర్రవల్లి నర్సయ్య, బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, నాయకులు అన్నెపు వెంకట్ కారుపోతుల శ్రీనివాస్ ఎడ్ల నరేష్ ,మర్రి కమల్ నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలు వాయిదా వేయాలని డిమాండ్

**బీ సీ యువజన సంఘం**
**తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ**



**కోరుట్ల, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** సర్పంచ్ ఎన్నికలను తక్షణమే వాయిదా వేసి 46వ జీవోను వెంటనే రద్దు చేస్తూ బీసీలకు న్యాయం చేయాలని బీ సీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ డిమాండ్ చేశారు. కోరుట్లలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కామారెడ్డి డిక్లరేషన్ పేరిట స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాగ్దానం నిలబెట్టు కోలేదని ఆయన ఆరోపించారు.

కులగణన ఆధారంగా జీవో నంబర్ 9ను ప్రభుత్వం జారీ చేసినప్పటికీ, కోర్టు స్టే విధించిన నేపథ్యంలో కేసు ఇంకా పెండింగ్‌లో ఉండగానే ప్రభుత్వం కొత్తగా జీవో 46ను జారీ చేసి రిజర్వేషన్లు మళ్లీ 22 శాతానికి తగ్గించిందని గోపికృష్ణ విమర్శిం చారు. జనాభాలో 60 శాతం ఉన్న బీసీలను ప్రభుత్వం మోసం చేసిందని, బీసీ సమాజం మొత్తం ఏకమై ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిం చాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షులు, మంత్రులు పదేపదే 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామన్నారు కానీ చివరికి బీసీలతో విశ్వాసఘాతం జరిగిందని ఆయన మండిపడ్డారు. తమిళనాడు మాదిరిగా రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆయన విమర్శించారు. బీసీలు, ఎస్సీ-ఎస్టీలు ఏకమై అగ్ర వర్ణాల ఆధిపత్యాన్ని ఎదుర్కో వాల్సిన అవసరముందని గోపికృష్ణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్ర ప్రసాద్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పలు బస్తి సమస్యలపై మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన టిఆర్ఎస్ నాయకులు బుర్ర లక్ష్మణ్ గౌడ్

**హైదరాబాద్, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** జూబ్లీహిల్స్ మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ని మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసిన బిజేఆర్ నగర్ డిఆర్ఎస్ నాయకులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ వారితోపాటు పలువురు నాయకులు మాజీ మంత్రిని కలిసి బీజార్ నగర్ బస్తీలోని పలు సమస్యలను గురించి చర్చించి వాటి సమస్యలకు పరిష్కారం కోసం చొరవ చూపాలని కోరుకున్నారు అదే విధంగా బాలాజీ నగర్ బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి పలువురు నాయకులు చేస్తున్న కృషిని హరీష్ రావు గారు అభినందించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానని కష్టకాలంలో పార్టీకి తోడున్న ప్రతి కార్యకర్తకు పార్టీలో సమీక్షిత స్థానం ఉంటుందని పేర్కొన్నారు..






## ఉమ్మడి నల్లగొండ డిసిసి అధ్యక్షులుగా బడుగులకు చోటు కల్పించడం పట్ల హర్షం

**మోత్కూరు, నవంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** ఇటీవల ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షుల పదవులు బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులైన పున్న కైలాస్ నేత, బీర్ల అయిలయ్య,గుడిపాటి నర్సయ్యలకు పదవులు కేటాయించిన పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్ .ఎస్.ఎస్ ) రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగ సోము యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నాడు ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు దాటిన బీసీలు అన్ని పార్టీలు రాజకీయంగా అన్ని రాజకీయ పార్టీలు ఉపయోగించుకొని రాజకీయంగా ఎదగనీవ్వకుండా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. దేశ జనాభాలో అత్యధిక ఉన్న బీసీలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో (నల్లగొండ భువనగిరి. బీసీలకు) సూర్యాపేట జిల్లాకు. ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. రానున్న రోజులల్లో బీసీలను అన్ని రాజకీయ పార్టీలు గుర్తించి సరైన రాజకీయంగా 50%, పదవులు కల్పించాలని ,లేని యెడల బీసీల సత్తా ఏమిటో రానున్న ఎన్నికల్లో చూపిస్తామని సోము యాదవ్ హెచ్చరించారు.

## శాస్త్రీయ దృక్పథాన్ని అలవార్చుకోవాలి

**జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు భాస్కరాచారి**

**మోత్కూరు, నవంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** పాఠశాల స్థాయి నుంచే సైన్స్ పట్ల ఇష్టాన్ని శాస్త్రీయ ఆలోచనలను పెంపొం దించాలని లక్ష్యంతో చెకుముకి ప్రతిభా పోటీలు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి తెలిపారు.. బుధవారం నాడు మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో







నిర్వహిస్తున్న మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రారంభించి మాట్లాడారు.. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి తీపి రెడ్డి గోపాల్ రెడ్డి కలిసి పరీక్ష పత్రాలను విడుదల చేశారు. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్నారు. ప్రైవేట్ పాఠశాల విభాగంలో సేయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల ,ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (మోత్కూరు) కస్తూర్బా గాంధీ పాఠశాలతో పాటు గురుకుల పాఠశాల( మోత్కూరు) విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో దత్తప్పగూడెం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జంగాచారి వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు ఏ వెంకటాచారి ,సరోజ, మధుకర్ ,రాజు , సారంగపాణి , అనిత , చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**మోత్కూరు, నవంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఎస్.ఎల్.ఎన్.ఎస్ పెయింటింగ్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం నాడు మున్సిపల్ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కూరెళ్ల కృష్ణ, ఉపాధ్యక్షుడు



పందుల యాదగిరి, కూరెళ్ల వెంకటేష్, సుంకిశాల యాదగిరి, ఉప్పల రమేష్, కూరెళ్ళ రమేష్, కూరెళ్ళ కిరణ్, కూరెళ్ల రంగా.చిన్న, ప్రశాంత్, కడియం నారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి టీ.. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో. టీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బందెల శ్రీనివాస్, నాయకులు నల్ల సాగర్, వస్తువుల వినోద్, డప్పు సాయి, కళ్లెం రమేష్ కూరెళ్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ఘనంగా జర్నలిస్ట్ ముత్యాల రమేష్ వివాహ మహోత్సవం

**రామన్నపేట, నవంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండల పరిధిలోని నీర్నేముల గ్రామానికి చెందిన జర్నలిస్ట్ ముత్యాల రమేష్ వివాహము భాగ్యలక్ష్మి తో బుధవారం రామన్నపేట మండల కేంద్రంలోని



మల్లికార్జున ఫంక్షన్ హాల్ , ముక్కాముల కవిత దుర్గయ్య గార్డెన్ లో జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా, రామన్నపేట మండలానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మీడియా మిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న
## సుద్దాల కాంగ్రెస్ నాయకులు

**గుండాల, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శించుకున్న యువ నాయకులు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శించుకున్న యువ నాయకులు జంపాల సోమన్న మరియు జై గౌడ్



ఉద్యమ నాయకులు బత్తిని మహేష్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు నాయని కృష్ణారెడ్డి దొంతి యాదగిరి తదితర బంధుమిత్రులు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి దర్శించుకుని గ్రామ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలియపరిచారు.

## దేవాలయంలో స్టోర్ రూమ్
## ప్రారంభించిన రమణారెడ్డి భాస్కర్ రెడ్డి

**చిట్యాల, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రంపల్లి లో బుధవారం కీ.శే.బొమ్మిడి సుధాకర్ రెడ్డి స్మారకార్థం వారి కుమారులు గ్రామం లోని లక్ష్మీదేవమ్మ దేవాలయం లో నిర్మించిన స్టోర్ రూమ్ ను వారి కుమారులు రమణ రెడ్డి, భాస్కర్ రెడ్డి



ప్రారంభించారు.దేవాలయం లో ప్రత్యేక పూజలు చేశారు. మేము గ్రామ అభివృద్ధి కీ మా వంతు తోడ్పాటు ను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బోడిగే లక్ష్మయ్య, నమ్ముల విజయ్ కుమార్, చెరుకు స్వామి,మిద్దెల రామలింగయ్య,మైల పరమేష్,నార్సింగ్ వెంకటేష్,రాచకొండ వెంకటేష్,బోడిగే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**వలిగొండ, నవంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో బుధవారం జై భీమ్ సేన ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా జై భీమ్ సేన అధ్యక్షులు వల్లమల్ల రత్నయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాలకు హక్కులు, రిజర్వేషన్లు కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుందర్ రావు, ఉపాధ్యక్షులు కట్ట సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నీలం నరేందర్, జాయింట్ సెక్రెటరీ సంగిశెట్టి రమేష్, కల్చరల్ సెక్రెటరీ నీలం నరేష్, కారోబార్ వనం జనార్ధన్, బిక్షపతి, నర్సయ్య, మత్స్యగిరి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో వేడెక్కిన రాజకీయాలు....

- **పల్లెలలో రాజకీయాల సందడి, సమావేశాలు, సమీక్షలు......**
- **బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనుకూలించని వారి ఆశలు మండల, పరిషత్ జిల్లా పరిషత్ పైనే...**



**మోత్కూరు, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పంచాయతీ ఎన్నికలకు కీలక అడుగు ముందు పడింది. గత సెప్టెంబర్ నెలలో ప్రకటించిన రిజర్వేషన్లు కాకుండా సుప్రీం కోర్ట్ ఆదేశాల మేరకు 50% రిజర్వేషన్లతోనే అమలు చేయాలని ఉన్నతాధికారులు కొత్తగా రిజర్వేషన్లను ప్రకటించారు. పంచాయతీ ఎన్నికలలో ముందుగా రిజర్వేషన్ల ప్రక్రియ ఆదివారం ఓ కొలిక్కి వచ్చింది. సుప్రీమ్ కోర్టు తీర్పు తో 50% లోబడి తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం 2019 లో కేటాయించిన రిజర్వేషన్ల శాతం ప్రకారం రోటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారాయ్యాయి.

### 50% లోబడి రిజర్వేషన్లతో బీసీలకు అన్యాయం..

సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు 50% రిజర్వేషన్లను మించకుండా రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్ 46 జారీ చేసింది. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నా 42 శాతం రిజర్వేషన్లు పై ఆశలు గల్లంతయ్యాయి. గతంలో లాగానే బీసీలకు 23% రిజర్వేషన్లు మాత్రమే దక్కాయి. దీంతో తాము ఆశించిన దాని కంటే రిజర్వేషన్లు తల కిందులు కావడంతో రెండేళ్ళ నుంచి బీసీలు తనక అనుకూలమైన స్థానాల్లో ప్రచారం చేసుకొని ఖర్చు పెట్టుకుంటూ వచ్చారు. ప్రస్తుతం రిజర్వేషన్లు మారడంతో తమ ఖర్చు శ్రమంత వృధా అయిందని లోలోపల ఆవేదన వ్యక్తం చేసుకుంటున్నారు. ఒకేసారి ఈమార్పు ఎన్నికల బరిలో నిలబడాలనుకున్న అనేకమంది ఆశలకు నిప్పుపై నీళ్లు పడ్డట్టు అయ్యింది.

### కలిసి రాని రిజర్వేషన్లు.. బీసీలలో ఆందోళన. .

సుమారుగా రెండేళ్ల నుంచి గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేద్దామని ఆశపడ్డ వారికి ప్రస్తుతం రిజర్వేషన్లు వారికి నిరాశే ఎదురైంది.

ప్రధానంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై బీసీలలో ఎంతో ఆశాజనంగా ఉన్నా.. ఎలాగైనా ఈసారి పోటీ చేసి గ్రామా లలో పట్టు సాధించుకోవాలని వారి ఆశలు నిరాశ" లు మిగిలాయి.

### రిజర్వేషన్లు అనుకూలించని వారికి మండల, జిల్లా పరిషత్ లపైనే...

గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచులుగా పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని వారికి తదుపరి. మండల, జిల్లా పరిషత్‌లపైనే ఆశలు పెట్టుకున్నారు. ఎన్నికలలోనైన తమకు కలిసి వస్తే ఎంపీటీసీ, జెడ్పిటిసిగా పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని తహతహలాడుతున్నారు.

### డిసెంబర్ 17 తర్వాతనే

సర్పంచుల ఎన్నికలు పూర్తయిన కొద్ది కాలానికే ఎంపిటిసి, జెడ్పిటిసి రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. సర్పంచుల పోటీ చేసే ఛాన్స్ రానివారు ఈ రిజర్వేషన్లు కోసం వెయ్యి కళ్ళలతో ఆశావహులు ఎదురుచూస్తున్నారు..






# చింతల భూపాల్ రెడ్డి ఆశయాలను సాధిస్తాం..

**దండా అరుణ్ కుమార్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు**

**చౌటుప్పల్, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీలో నీ 9 ,11,17,18,20, వార్డుల లో భూపాల్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి కొవ్వొత్తులతో కాలనీవాసులు నివాళులు అర్పించండి జరిగింది .ఈ సందర్భంగా మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణ ప్రజలకు ఏ ఆపద వచ్చిన పరిష్కారానికి దిక్కయి నిలిచాడని అన్నారు. భూపాల్ అన్న స్ఫూర్తితోనే చౌటుప్పల్ నాలుగు ఎంపీటీసీలను గెలిపించుకోవడం జరిగిందని అన్నారు. పార్టీ నిర్మాణంలో ఒక ప్రణాళిక బద్ధంగా యువ కార్యకర్తలను నిరంతరం ప్రోత్సహిస్తూ కొత్త తరాన్ని తయారు దిశగా కార్యకర్తల వ్యక్తిగత మంచి చెడులు తెలుసుకుంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటూ చిన్న పెద్దలను అన్న, తమ్మి, అంటూ అందరినీ కలుపుకొని పోయి మృదుస్వభావిగా అందరి నాలుకల్లో మెదలాడే వాడని అన్నారు.

చౌటుప్పల్ మండల ప్రజలందరికీ పెద్ద దిక్కుగా ఉంటూ పార్టీలకు అతీతంగా ఎంత తెగని పంచాయతీలను కూడా భూపాల్ రెడ్డి పరిష్కారం చేసేవాడని అన్నారు. చౌటుప్పల్ కి ఒక పెద్ద దిక్కును కోల్పోయామని ప్రజలందరూ విలపిస్తున్నారు అని అన్నారు .ఈ కార్యక్రమంలో తొమ్మిదవ వార్డు శాఖ కార్యదర్శి గుణమునిఐలయ్య, 11వ వార్డు శాఖ కార్యదర్శి చింతకింది పాండు, 17వ వార్డు కార్యదర్శి ఎండి ఖయ్యూం ,20వ వార్డు కార్యదర్శి ఎం డి జానీ బాయ్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండారు నరసింహ, గోపగోని లక్ష్మణ్, బత్తుల దాసు, కందగట్ల ఆనంద్, ఎండి రేష్మ, గుణముని రాములు, కలకుంట్ల శివ, రహీం, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బత్తుల రమేష్, వెల్తురు జంగయ్య ,ఎండి హమీద్ ,గంట శంకర్ రెడ్డి, ఎండి కాసిం ,తదితరులు పాల్గొనడం జరిగింది.

## అంబేద్కర్‌ను స్మరించుకొని నిశ్చితార్థం జరుపుకున్న
# పేట ప్రభాస్ - అనుల నూతన జంట

**కోరుట్ల, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):**
భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని దాన్ని రూపొందించిన మహనీయుడు బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ ను స్మరించుకుంటూ తన విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం నిశ్చితార్థం జరుపుకున్న నూతన జంట పేట ప్రభాస్ - అను లను పలువురు అభినందించారు. ఇంత గొప్ప ఆలోచనతో నిర్ణయం తీసుకున్న ఆ యువజంటను వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరు సంతోషంగా దీవించారు.

బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం ముత్యం పేట గ్రామంలో కొలువైన అంబేద్కర్ విగ్రహం వద్ద సంవిధాన్ దివస్ లో బాగంగా కోరుట్ల కు చెందిన తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ - సుకన్యల కుమారుడు పేట ప్రభాస్ విన్ ముత్యం పేట గ్రామానికి చెందిన సుద్దాల నాగయ్య - లక్ష్మీల కూతురు అను వీరిద్దరూ నూతన జంట రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ మహాశయుడు దీవేనలు పొందాలనే నిర్ణయం తీసుకొని దాన్ని పాటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఔన్నత్యాన్ని దశదిశలా విస్తరించిన అంబేద్కరుడే మాకు ఆదర్శం అంటూ దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అని తనకు ఎన్నో అవకాశాలు వచ్చిన దేశ శ్రేయస్సే ముఖ్యమనుకున్న విశ్వజ్ఞానుడు తాను భారత రాజ్యాంగం రాయడం వల్లే దేశ పౌరులుగా మనం ఇంతటి స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నామని ఇంత గొప్ప రాజ్యాంగ దినోత్సవం రోజున మేము నిశ్చితార్థం చేసుకోవడం గర్వంగా ఉందని తమ ఆనందాన్ని వ్యక్త పరిచారు.

ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాలు, ప్రజాసంఘాలు, ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్



నాయకులు వుయ్యాల నర్సయ్య, బలిజ రాజరెడ్డి, ఆకుల హన్మాండ్లు, ఎళిశెట్టి గంగారెడ్డి, ఇట్యాల రాజేందర్, కట్కూరి మల్లేష్, పెడిమల్ల రాజు, చెట్ పల్లి లక్ష్మణ్, యాటం అరుణ్, ఎస్ రాజయ్య, దికొండ మురళి, చిట్యాల లచ్చయ్య, రాజయ్య, రాజేష్ ,సుద్దాల ఆశయ్య, బాబులు, రాజ్ కుమార్, రంజీత్, రఘు, ఈశ్వర్, శ్రీనివాస్, విజయ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**కోరుట్ల, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):**
భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించి అందించిన రోజు సందర్భంగా బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల యువజన సంఘం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగం పట్టికను ప్రతిజ్ఞ చేశారు. పలువురు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించడం వల్లే ప్రస్తుతం దేశంలో అన్ని మతాలకు అన్ని కులాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. ఆయన రాజ్యాంగం రచించకుంటే ప్రస్తుతం దేశం ఈ విధంగా ఉండేది కాదని అన్నారు. దేశం కోసం ఆయన రక్త మాంసాలను కరిగించి రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. ప్రస్తుతం కొందరు మనువాదులు అంబేద్కర్ను రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం వ్యవహరించడం జరుగుతుందని వారికి



తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అంబేద్కర్‌కు, దళితులకు గాని అన్యాయం జరుగుతే ఇకనుండి ఊరుకునేది లేదని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య బలిజ రాజారెడ్డి అంబేద్కర్ మాల సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్ కోశాధికారి సామల వేణు గోపాల్, సహాయ కార్యదర్శి కండ్లే మైకేల్, తాజా మాజీ కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, బద్ధి సుజాత మురళీధర్, సామల గంగా నరసయ్య ,కాంగ్రెస్ నాయకులు పసుల కృష్ణ ప్రసాద్, బన్న రాజేష్ ,మ్యాదరి రాజేష్, మగ్గిడి వెంకటి ,సామల దశరథం, ఉయ్యాల శేఖర్, చిట్యాల లచ్చయ్య, బలిజ రాజశేఖర్, నల్లాల విక్రమ్ పాల్గొన్నారు.



## వివాహా మహోత్సవ కార్యక్రమంలో
## పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

**దేవరకొండ, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):**
బుధవారం నాడు నేరేడుగొమ్ము మండలంలోని పేర్వాల గ్రామానికీ చెందిన శ్రీమతి గంగాపురం జ్యోతి అంజయ్య గార్ల కుమార్తె (దీక్షిత గణేష్) ల పోలేపల్లి క్రాస్ రోడ్డు లోని ధనలక్ష్మి గార్డెన్ లో జరిగిన వివాహా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పిసిసి సభ్యులు, పిఎసిఎస్ సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ జాలే నసింహారెడ్డి

ఈ కార్యక్రమంలో చందంపేట మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, మాజీ సర్పంచ్ అంజయ్య, ఇప్ప తిరుపతి రెడ్డి, కోరుట్ల వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, బందేల తిరుపతయ్య, డీలర్ శంకర్, చాట్ల వెంకటయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.






## సూరి ఆర్ట్స్ షాప్‌ను ప్రారంభించిన రామవత్ రవీంద్ర కుమార్, వడ్త్య రమేష్ నాయక్

దేవరకొండ, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):
దేవరకొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సూరి ఆర్ట్స్ షాప్ ను దేవరకొండ మాజీ శాసనసభ్యులు బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్ర



కుమార్ బిఆర్ ఎస్ బిదేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా సూరి ఆర్ట్స్ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు గాజుల ఆంజనేయులు మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల కోడ్ అమలు ఫ్లెక్సీలు బ్యానర్లు తొలగింపు

గట్టుప్పల, నవంబర్26(వార్త వేదిక సూర్య:):
తెలంగాణలో స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగడం తో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో గట్టుప్పల మండలం కేంద్రంలో ని వివిధ పార్టీల ఫ్లెక్సీ బ్యానర్ల ను గ్రామా పంచాయతీ సిబ్బంది తో తొలగించారు.ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని అధికారులు తెలిపారు.

## వివిధ శుభకార్యల్లో పాల్గొన్న బి.ఎస్.ఆర్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):
చింతపల్లి మండలం గోడకోండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సినియర్ నాయకులు పూల యాదయ్య కూతురు మౌనికురాకేష్ గార్ల వివాహం ఎస్విఆర్



పంక్షన్ హాల్‌లో జరుగగా అట్టి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అదేవిధంగా సిద్దాల దశరథ గార్డెన్ లో మదునాపురం గ్రామానికి చెందిన జంగిటి మల్లయ్య గారి కుమారుడు జంగిటి శివకుమార్చందన గారి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో శంకర్ సార్, పడకంటి కృష్ణ,మోగుతాల దుర్గయ్య గౌడ్, రాజు నాయక్, కిరణ్ నాయక్,జంగిటి శ్రీనివాస్, జగన్ నాయక్, రామకృష్ణ,పోల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఫలాలు ప్రజలందరికీ అందేలా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలి

నల్లగొండ,నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):
దళిత సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నల్గొండ లో అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రేకల సైదులు, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంద



యాదగిరి, జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు అద్దంకి రవీందర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశ పౌరులకు న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం అందిస్తూ రాజ్యాంగాన్ని ఆమోదించి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యాంగ ఫలాలు ప్రజలందరికీ అందేలా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బొజ్జ నాగరాజు, శ్రీను,రాములు, కవితలు పాల్గొన్నారు.

# 76వ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు

దేవరకొండ, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):
తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు ఆధ్వర్యంలో దేవర కొండ స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న ప్రపంచ మేధావి విశ్వ మానవుడు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎర్ర ఆంజనేయులు మాట్లాడుతూ సర్వభౌమ సర్వసత్తాక సౌమ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా నవంబర్ 26 1949 నా భారత రాజ్యాంగం ఆమోదించబడ్డ రోజు 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలైన రోజు అని ఆయన తెలిపినారు



భారత రాజ్యాంగం రాయడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు రాశారని రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు ఆదేశిక సూత్రాలు భారత ప్రజలకు రక్షణ కవచాలుగా ఉన్నాయని భారత రాజ్యాంగం ద్వారా స్వేచ్ఛ స్వాతంత్రం మహిళల హక్కులు సమానత్వం సకల జనులు సకల జీవరాసులు జీవిస్తున్నారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రతి పల్లెలో ప్రతి గూడెంలో భారత రాజ్యాంగాన్ని ప్రజలందరికీ రాజ్యాంగ హక్కులను తెలియపరచాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ సెక్రటరీ సుక్క ముత్తయ్య పీఏ పల్లి మండల అధ్యక్షులు దున్న ముత్యాలు గుడిపల్లి మండల అధ్యక్షులు బోడ నాగరాజు జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలపై మోడీకి ప్రతిఘటన తప్పదు.**

**రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి**

నల్లగొండ, నవంబర్ 26 (వార్తా వేదిక సూర్య):
కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అలాగే కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాడాలని, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద జరిగిన సిఐటియు, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2021 సంవత్సరంలో రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని,వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడింపు ద్వారా వచ్చిన మిగులును రైతులకు పంచాలి.



కనీస మద్దతు ధరల చట్టం కొనుగోలుకు గ్యారెంటీ చేయాలని వెంటనే ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లోని అన్ని మండలాలో మార్కెట్‌లను అందుబాటులోకి తేవాలని రైతులు, వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణ మాఫీ పథకాన్ని ప్రకటించి.మైక్రో ఫైనాన్స్ దోపిడీని అరికట్టాలి, రుణగ్రహీతలను చట్టవిరుద్ధంగా వేధించడంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. విద్యుత్, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయొద్దు. స్మార్ట్ మీటర్లు పెట్టొద్దు. విద్యుత్ బిల్లు – 2025 ను రద్దు చేయాలి. గృహవినియోగ దారులందరికి నెలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలి.రైతులు, కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే వాణిజ్య ఒప్పందాలను అలాగే కార్మికుల హక్కుల కాలరాయటానికి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోట్లనురద్దు చేయాలి భారతదేశంలో సాధారణ పంటల సమయంలో పంట ధరలను తగ్గించే అన్ని వ్యవసాయ పంటల దిగుమతులను నిషేధించండి. వరదలు, ప్రకృతి వైపరీత్యాలను జాతీయ విపత్తులుగా ప్రకటించాలి.అన్ని విపత్తు ప్రభావిత రాష్ట్రాలకు రూ.1 లక్ష కోట్ల పరిహారం ఇవ్వాలి. కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల పరిహారం ఇవ్వాలి.ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలి. ఈ పథకం ద్వారా 200 రోజుల పని, రోజు కూలీ రూ.700 ఉండేలా చర్యలు తీసుకోవాలి. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి. క్యాజువల్, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలి.

నియామకాలపై నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలి. ప్రభుత్వ, ప్రభుత్వ రంగం సంస్థలలో ఖాళీగా ఉన్న 65 లక్షల పోస్టులను భర్తీ చేయాలి. పాత పెన్షన్ పథకాన్ని పున రుద్దరించాలి రిజర్వేషన్ల ను కాపాడటానికి ప్రైవేటీకరణను ఆపాలి.ఎస్సీ,ఎస్టీ,మైనారిటీలకు సామాజిక రిజర్వేషన్లను కఠినంగా అమలు చేయాలి. వ్యవసాయ భూమిని విచక్షణారహితంగా సేకరించడాన్ని ఆపాలి. పునరావాసం కోసం ప్రజల హక్కులను గౌరవించాలి.

బుల్డోజర్ రాజ్ వద్దు, యుద్ధోన్మాద అధికార యంత్రాంగంపై కఠినమైన చర్యలు తీసుకోవాలి.2013 భూసేకరణ చట్టం ప్రకారం భూసేకరణ బాధితులందరికీ గ్రామీణ ప్రాంతాల్లో 4రెట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 రెట్లు పరిహారం ఇవ్వాలి. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి. కనీస వేతనాల హక్కును రక్షించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య,సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు,రాష్ట్ర మహిళ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల, కెవిపిఎస్, జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి సిఐటియు జిల్లా నాయకులు డబ్బికారి మల్లేష్,ఎండి సలీం,దండెంపల్లి సత్తయ్య,అవుట రవీందర్, రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి,రాగిరెడ్డి మంగారెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు లూర్దు మారయ్య, మన్నెం బిక్షం, కట్ట అంజయ్య, సలివోజు సైదాచారి గంజి రాజేష్ ఆవుల అనురాధ కత్తుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీలని కాల్చి బూడిద చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై సమరం చేస్తాం..

**- సుధాకర్ మహారాజ్, డిఎస్పీ జిల్లా కార్యదర్శి**

నాంపల్లి,నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):
నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్వోకి రిప్రెసెంటేషన్ ఇస్తూ తెలంగాణలో వున్న బీసీలకు ఈ మధ్యలో ప్రకటించిన 42% బీసీ రిజర్వేషన్స్‌ల విషయంలో ముఖ్యమంత్రి 2 కోట్ల మంది బీసీ ల జీవితాల తో ఆడుకుంటూ, ఆగం చేస్తూ వారిని అగ్నికి ఆహుతి చేస్తున్నట్లుగా ఉంది. మొత్తంగా బీసీల ఆత్మగౌరవం పై దెబ్బ కొట్టారు ముందేమో "బీసీల కామారెడ్డి డిక్లరేషన్" అన్నాడు ఆ తర్వాత స్థానిక సంస్థలు,విద్యా ఉద్యోగ,42 శాతం రిజర్వేషన్లు అన్నాడు కానీ ఇది 9వ షెడ్యూల్లో పెట్టించి పోరాడకుండా రాజ్యాంగ బద్దత, చట్ట బద్దత లేని పనికిరాని చట్టాలు చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఈ ద్రోహాన్ని అగ్రవర్ణ పార్టీలో ఉన్న బీసీ నాయకులు గమనించలని జిల్లా కార్యదర్శి సుధాకర్ మహారాజ్ మాట్లాడారు. ఇపుడు స్థానిక సంస్థల్లో వాళ్లకు తగిన బుద్ధి చెబుతూ ఈ స్థానిక ఎన్నికలను రద్దు చేయాలని అలాగే బీసీ రిజర్వేషన్లను 23% కు తగ్గించిన జీవో నెంబర్ 46 ను తక్షణమే రద్దు చేయాలని ఈ ధర్మ సమక్ పార్టీ కోరుతుంది ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ




మండల అధ్యక్షుడు నరేందర్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి మహారాజ్ మండల నాయకులు రమేష్ శివ రాకేష్ తదితరులు పాల్గొ



న్నారు. ప్రధాన కార్యదర్శి చిరంజీవి మహారాజ్ మండల నాయకులు రమేష్ శివ, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బస్‌ల విధానంలో మార్పులు చేసి ఆర్‌టిసిలకే ఇవ్వాలి

**- డిమాండ్స్ డే నిరసన**

నల్లగొండ,నవంబర్ 26 (వార్త వేదిక సూర్య): విద్యుత్ బస్ ల విధానం లో మార్పులు చేసి ఆర్ టి సి లకే ఇవ్వాలని, ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నలగొండ డిపో గౌరవ అధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, రాష్ట్ర కోశాధికారి కె ఎస్ రెడ్డి లు డిమాండ్ చేశారు. బుధవారం యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నలగొండ బస్ డిపోలో ఆర్టీసీ కార్మికులకు డిమాండ్ డే సందర్భంగా బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ ల అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్స్ ను రద్దు చేయాలని,కేంద్ర ప్రభుత్వ లేబర్



పాలసీ "శ్రమ శక్తి నీతి – 2025" ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.టి జి ఎస్ ఆర్ టి సి లో కార్మిక సంఘాల పై ఉన్న ఆంక్షలు ఎత్తి వేసి గుర్తింపు ఎన్నికలు, సి సి ఎస్ కు ఎన్నికలు జరపాలని కోరారు.రిటైర్ అయిన వారికి రావలిసిన అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాల,2021,2025 వేతన ఒప్పందాలను చేయాలి. 2017 అలవెన్సులు సవరించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీని ప్రైవేటుపరం చేయాలని కుట్రలు మానుకోవాలని ప్రజా రవాణా సంస్థను కాపాడాలని జరుగుతున్న పోరాటంలో ప్రజలు ప్రజాస్వామ్యవాదులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ, సహాయ కార్యదర్శి కె శ్యాంసుందర్, డిపో కార్యదర్శి గులాం రసూల్ , అధ్యక్షులు ఎం నరసింహయ్య, ఉపాధ్యక్షులు ఎండి ఇక్బాల్, రావుల నరసింహ, సిఐటియు నాయకులు కత్తుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# 12వ బెటాలియన్‌లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

నల్లగొండ,నవంబర్ 26 (వార్త వేదిక సూర్య): భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 12 వ బెటాలియన్ అన్నేపర్తి ప్రాంగణంలో కాన్స్టిట్యూషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ




సంద్భంగా కె. వీరయ్య డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ రచనలో చేసిన అమూల్యమైన సేవలను స్మరించుకుంటూ, 1949 లో రాజ్యాంగ కమిటీ ముసాయిదా సిద్ధం చేసి, 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన కె. వీరయ్య మాట్లాడుతూ.."భారత రాజ్యాంగం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందరికీ అందించే లక్ష్యంతో రూపొందించబడింది. పోలీసు విభాగం సమాజ రక్షణలో కీలకపాత్ర పోషిస్తోంది. ప్రతి సిబ్బంది రాజ్యాంగ సూత్రాలు,హక్కులు, బాధ్యతలు, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను కచ్చితంగా పాటించాలి" అని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ సి.హెచ్. ఆంజనేయ రెడ్డి,



ఏవో అతీక్ ఉర్ రహమాన్, యూనిట్ హాస్పిటల్ డాక్టర్ షర్మిలా దేవి, మినిస్టీరియల్ స్టాఫ్, ఆర్ఐలు, అర్ఎస్ఐలు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## అయ్యప్ప స్వామి దేవాలయానికి డిజె సౌండ్ సిస్టం బహుకరణ

**చౌటుప్పల్, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీ సత్యదేవా సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పలకు కచరకుంట్ల వెంకటరెడ్డి గురుస్వామి 27వ శబరి యాత్ర సందర్భంగా అయ్యప్ప దేవాలయానికి భజన మండలి సంబదిన 1పిన్ DJ, మనిటర్, వైర్ లేష్ మౌత్, 4 మౌతులు, 2డిక్కీలు, 3తాలలు, 2గజ్జలు దేవాలయ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి కి బుధవారం అందజేసినారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కమిశెట్టి భాస్కర్ గురుస్వామి మాట్లాడుతు కంచరకుంట్ల వెంకట్ రెడ్డి గురుస్వామి ప్రత్యేక ధన్యవాదములు



తెలిపినారు. గురుస్వామి కుటుంబంనికి అయ్యప్ప స్వామి అనుగ్రహం ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. దేవాలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి, గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి ఉప్పు ఆంజనేయులు బోరేం రాజశేఖర్ రెడ్డి సుక్క సుదర్శన్ తీరందాస్ జగన్నాథం మరియు గుంటోజు ఆంజనేయ చారి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిరంతరం పనిచేస్తా



**గట్టుప్పల, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** మునుగోడు. ఇప్పర్తి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని యువ నాయకుడు గోలి లింగస్వామి అన్నారు బుధవారం ఇప్పర్తి గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరి ఆశీర్వాదం తమపై ఉండాలని. ఏ ఒక్కరికి ఏ ఆపద వచ్చిన నేను అండగా ఉంటానని. ఇప్పర్తి గ్రామంలో ఉన్న ప్రజలందర్నీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ప్రస్తుతం జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.గ్రామంలో ఉన్న ఇతర పార్టీలో ఉన్న వారందరూ ఒకసారి ఆలోచించాలని. తాను రాజకీయాల కోసం కాదని పేద ప్రజలకు సేవ చేసేందుకే ముందుకొచ్చానని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలందరూ ఆశీర్వాదం గ్రామంలో నాకుందని హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**నల్లగొండ,నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** భారత రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సూచనల మేరకు అడిషనల్ యస్పి రమేష్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకుంటూ,



రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలు, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలనే ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ..రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం, ప్రతి పౌరుడు దాని స్ఫూర్తిని కాపాడే బాధ్యత వహించాలని సూచించారు. రాజ్యాంగంలో పోలీసుల ప్రాధాన్యత ఎంతో విశిష్టమని, ప్రజల భద్రత, చట్ట అమలు, శాంతి పరిరక్షణలో పోలీసులు కీలక భూమిక వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి డియస్పి మల్లారెడ్డి, ఏ.ఓ శ్రీనివాసులు,ఆర్.ఐ లు సంతోష్, శ్రీను, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం అందరి హక్కులకు రక్షణ కల్పిస్తుంది

**- ఇన్చార్జి డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి**

**నల్లగొండ,నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** భారత రాజ్యాంగం అందరి హక్కులకు రక్షణ కల్పిస్తుందని ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలోని మౌలిక హక్కులు, బాధ్యతలు ప్రతి



పౌరుడు తెలుసుకొని ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ వ్యవస్థలు, అధికారులు రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టాలన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సోదర భావం వంటి రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారందరి చేత భారత రాజ్యాంగ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమానికి చండూర్ ఆర్డీవో శ్రీదేవి, కలెక్టరేట్ ఏవో మోతిలాల్ నాయక్, సి సెక్షన్ సూపరింటిండెంట్ కృష్ణమూర్తి హాజరయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ పొత్తు ధర్మాన్ని పాటించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**

**భువనగిరి, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** సర్పంచ్ ఎన్నికలలో నిత్యం ప్రజల కోసం పోరాటాలు ఉద్యమాలు నిర్వహించే సిపిఐ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.బుధవారం రోజున సిపిఐ జిల్లా కార్యాల యంలో జిల్లా కౌన్సిల్ సమావేశం బోడ సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించారు .ఈ సందర్భంగా యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నుండి కాంగ్రెస్ తో ఈ రాష్ట్రంలో అవగాహనతో ఉన్న నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలలో కూడా కలిసి పనిచేయ దానికి సిపిఐ సిద్ధంగా ఉందని, సిపిఐ పార్టీకి బలం ఉన్నచోట సర్పంచులుగా, వార్డు మెంబ ర్లుగా పోటీ చేసే స్థానాలకు సీట్ల సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని, కాంగ్రెస్‌తో పాటు సిపిఎం ఇతర వామపక్ష పార్టీలతో కలిసి సర్పంచ్ ఎన్నికల్లో కలిసి పోటీ




చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని, వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చర్చలకు ఆహ్వానించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, ఎండి ఇమ్రాన్, చెక్క వెంకటేష్, బచ్చనగోని గాలయ్య, ఉప్పల ముత్యాలు, చిగుర్ల లింగం, పల్లె శేఖర్ రెడ్డి, పెరబోయిన మహేందర్, ఏశాల అశోక్, కల్లేపల్లి మహేందర్, గాదేగాని మాణిక్యం, మారుపాక వెంకటేష్, సలిగంజి వీరస్వామి, అన్నేమైన వెంకటేష్, గోదల్ల భూషణ్, సిలివేరు దుర్గయ్య, దాసరి లక్ష్మయ్య, ఉప్పల శాంతి కుమార్, బబ్బురి శ్రీధర్, గుర్రం రాజమణి, భరతమ్మ, జక్క దయాకర్ రెడ్డి, జెల్ది రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం

**ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీశివాలయానికి 10 లక్షల విరాళం**

**కోరుట్ల, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం ఘనంగా జరిగింది. ఉదయం సుబ్రహ్మణస్వామి మూలవిరాట్టుకు భక్తులు సామూహికంగా పాలాభిషేకం చేశారు. అనంతరం కంఠేశ్వర సేవాసమితి వారి నిర్వహణలో శ్రీవల్లీ, దేవసేనా సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాముశర్మ, వినయ్ శర్మలు స్వామి వారికి అభిషేకాలు, కళ్యాణం నిర్వహించారు. 41 మంది దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు. షష్టి రోజున కుజ దోషం, వివాహం కానివారు ఈ పాలాభిషేకం, కళ్యాణంలో పాల్గొంటే దోషాలు తొలిగి వారు కోరిన కోరికలు నేరవేరుతాయన్నారు. షష్టి సందర్భంగా 154 మంది అయ్యప్ప దీక్ష స్వీకరించారు.ఆలయ ఆవరణలో 3 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించదలచిన ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీశివాలయానికి





అయ్యప్ప ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు చిదురాల నారాయణ గురుస్వామి 5 లక్షలు, సుబ్రహ్మణ్య షష్టి శాశ్వత అన్నదాత గుండేటి నాగరాజు-రాధ దంపతులు 5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. శివాలయ నిర్మాణానికి భక్తులు ధన, వస్తు రూపేణ సహకరించి, శివాలయ నిర్మాణంలో భాగస్వాములై పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి అన్నారు. అనంతరం భక్తులకు, స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోట రాజు, జుంబర్తి రమేష్, మరిపెల్లి రవిగౌడ్, సాయిరాం గోపాల్, శ్రీరాముల శ్రీనివాస్, కాసు క్రాంతి, నిమిషకవి నాగరాజు, అల్వాల శ్రీనివాస్, ఎన్నమనేని వెంకటేశ్వర్రావు, యాగండ్ల శ్రీనివాస్ గౌడ్, కుందారపు జితేందర్, వానా కార్ రాజు, మాజీ మున్సిపల్ చేర్మేన్ అన్నం లావణ్య భక్తులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి మూలధారం...

**ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎం.జె.ఎఫ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్ పెల్లి లక్ష్మణ్.**

**కోరుట్ల, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** భారత రాజ్యాంగం మనదేశ ప్రజాస్వామ్యానికి మూలధారమని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీమ్ అనే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని మనమంతా రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత



సమర్థవంతమైన సేవలందించా లని చెట్టుపల్లి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. "భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి మూలాధారం అని న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మౌలిక సూత్రాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందు పరిచారని చెప్పారు. ప్రజలరక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాంగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్, బంగారు ప్రమోద్, వ్యాక చంద్రశేఖర్ పాల్గొన్నారు.





# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం...

**మోత్కూరు, నవంబర్ 26 (వార్తా వేదిక సూర్య):** బడుగు, బలహీన వర్గాలకు నిరంతరం కృషి చేసిన భారత రాజ్యాంగ నిర్మాత , ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని మండల బీసీ జేఏసీ అన్నారు. బుధవారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి మండల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మండల నాయకులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, అన్నెపు వెంకట్, ఎడ్ల నరేష్, కాదుపోతుల శ్రీనివాస్, మర్రి కమల్ నాథ్, పల్లె నర్సిం.హ్మ తదితరులు పాల్గొన్నారు.

**పాలడుగులో......**

మండలంలోని పాలడుగు గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకులు కొంపల్లి భాస్కర్ మాట్లాడుతూ సమానత్వం ,స్వేచ్ఛ, న్యాయం సౌభ్రాతృత్వం భారత రాజ్యాంగాన్ని అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేనని పేర్కొన్నారు. దేశంలో ప్రతి పౌరుడు తమ హక్కులకు తో పాటు బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే ప్రజలే ముందుండి రాజ్యాంగ విలువలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ స్థానిక నాయకులు కొంపల్లి అంజయ్య, కేశబోయిన శ్రీరాములు, అంతటి బక్కయ్య గౌడ్ ,కొంపల్లి చందు, కొంపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్

**హాజరైన లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్**

**రామన్నపేట, నవంబర్ 26(వార్త వేదిక సూర్య):**

రామన్నపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల నుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు సృజన సమక్షంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేశారు. విద్యార్థులకి అవగాహన విద్యా ర్థులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్దులు చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అఘాయిత్యాలు జరుగు తున్న తరుణంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యం అని అన్నారు. విద్య హక్కు చట్టం, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు, బాల కార్మికుల చట్టాలు, బాల్య వివాహాలు, తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్ధులకి ఏదైనా ఇబ్బందులు ఉంటే లీగల్ ఎయిడ్



క్లినిక్ ద్వారా లీగల్ సర్వీసెస్ దృష్టికి తీసుకువచ్చి, సమస్యలు పరిష్కారం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్దులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది

**మాలమహానాడు ఆఫ్ ఇండియా కార్యదర్శి దళితరత్న తెల్లమల్ల యాదగిరి**

**నల్లగొండ, నవంబర్ 26 (వార్త వేదిక సూర్య):** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక నల్గొండ జిల్లా కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద భారత జాతి ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాలమహానాడు ఆఫ్ ఇండియా కార్యదర్శి దళితరత్న తెల్లమల్ల యాదగిరి మాట్లాడుతూ.. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు అవిశ్రాంతంగా శ్రమించి కుల, మత, వర్గ, లింగ బేదాలు లేకుండా భారత దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించారు. కానీ మనువాద బావజాలం గల అగ్రకుల పాలకులు ప్రస్తుతం రాజ్యాంగంలో హక్కులను ఒక్కొక్కటిగా తొలగిస్తూ, రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రస్తుత సందర్భంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన భాద్యత ప్రజలపైన ఉందన్నారు.. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఐన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచన చేసిన రాజ్యాంగాన్ని కాపాడుకోకపోతే మన దళితులు తాత, ముత్తాతలు అనుభవించిన మూతికి ముంత, ముడ్డికి చీపురు లాంటి బానిసత్వంలోకి నెట్టబడుతామనే విషయాన్ని గ్రహించి దళిత జాతి మేలుకోవలసిన అవసరం ఎంతైనా వుందన్నారు.






# ఫ్యాన్స్‌కు బాలయ్య 'డబుల్' ట్రీట్..

బాలకృష్ణ ప్రస్తుతం హిట్ కాంబినేషన్ ను రిపీట్ చేస్తున్నాడు. తనకు ఇప్పటికే తనకు సింహా, లెజెండ్, అఖండ వంటి హిట్స్ ఇచ్చిన దర్శకుడు బోయపాటి శ్రీనుతో



నాల్గోసారి 'అఖండ 2 తాండవం' సినిమాతో పలకరించబోతున్నాడు. ఈ సినిమా డిసెంబర్ 5న ప్యాన్ ఇండియా లెవల్లో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ, భోజ్ పురి, అవధ్ భాషల్లో విడుదల కాబోతుంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ట్రైలర్ అఖండ 2 తాండవం పై అంచనాలు పెంచేశాయి. ఈ సినిమా తెలుగు రాష్ట్రాలతో పాటు హిందీలో భారీ బిజినెస్ చేసినట్టు సమాచారం. అంతేకాదు బాలకృష్ణ కెరీర్ లో తొలి ప్యాన్ ఇండియా చిత్రం ఇదే కావడం గమనార్హం. ఓ హీరో సినిమా 65 యేళ్ల వయసులో ప్యాన్ ఇండియా లెవల్లో విడుదల కావడం అనేది మాములు విషయం కాదు. రజనీకాంత్, కమల్ హాసన్, చిరంజీవి, మోహన్ లాల్ తర్వాత ఈ ఏజ్ లో ప్యాన్ ఇండియా వ్యాప్తంగా తన సినిమాను విడుదల చేసిన సీనియర్ హీరోగా బాలయ్య రికార్డులకు ఎక్కాడు. తాజాగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో చేస్తోన్న చిత్రంలో చారిత్రక పాత్రలో కనువిందు చేయబోతున్నాడు. ఈ మూవీలో బాలకృష్ణ మరోసారి డ్యూయల్ రోల్లో చేయబోతున్నట్టు తెలుస్తుంది. ఇద్దరు రాజులు కత్తితో పట్టుకున్న ఫోటో ను విడుదల చేశారు. వీరిసింహారెడ్డి తర్వాత మరోసారి గోపీచంద్ మలినేనితో మరోసారి డ్యూయల్ రోల్ ఫార్ములాతోనే ఆడియన్స్ ముందుకు రాబోతున్నాడు. ఇక బాలయ్య, బోయపాటి శ్రీను విషయానికొస్తే.. వీళ్ల కాంబినేషన్ లో వచ్చిన అన్ని సినిమాల్లో బాలకృష్ణ డ్యూయల్ రోల్స్ చేయడం విశేషం. తాజాగా గోపీచంద్ మలినేని .. బాలకృష్ణ తో చేయబోతున్నది చారిత్రక నేపథ్యమున్న సినిమా.

ఈ సినిమా పూజా కార్యక్రమానికి ఏపీ మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ హాజరై స్క్రిప్ట్ ను నిర్మాతలకు అందజేశారు. బి.గోపాల్ తొలి షాట్ కు క్లాప్ కొట్టారు. బాలయ్య చిన్న కూతురు తేజస్విని కెమెరా స్విచ్చాన్ చేశారు. ఫస్ట్ షాట్ కు బాబీ, బోయపాటి శ్రీను, బుచ్చిబాబు సమిష్టిగా డైరెక్ట్ చేశారు. ఈ కార్యక్రమానికి స్టార్ దర్శకులు, అనేక మంది నిర్మాతలు హాజరయ్యారు.

# చిన్న సినిమా సెన్సేషన్..

అఖిల్ రాజ్, తేజస్వినీ ప్రధాన జంటగా నటించిన 'రాజు వెడ్స రాంబాయి' విడుదలైన వెంటనే ప్రేక్షకుల ప్రేమను సంపాదించి, థియేటర్లలో విజయవంతంగా దూసుకుపోతోంది. హృదయాన్ని హత్తుకునే ప్రేమకథగా విమర్శకులు, ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు అందుకుంటోంది. మొదటి రోజు నుంచే మంచి ఓపెనింగ్స్ నమోదవడంతో ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దృఢమైన స్థాయి సాధించింది. తాజాగా బయటకు వచ్చిన వసూళ్ల సమాచారం ప్రకారం, ఈ సినిమా మొదటి మూడ్రోజుల్లో రూ. 7.28 కోట్లు గ్రాస్ రాబట్టింది. ప్రత్యేకత ఏమిటంటే రోజు రోజుకు కలెక్షన్లు పెరుగుతూ వస్తుండటం. తొలి రోజు కంటే రెండో రోజు, రెండో రోజు కంటే మూడో రోజు కలెక్షన్లు మరింత మెరుగ్గా రావడం చిత్ర విజయాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది. డా. నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్‌పై ఈ చిత్రాన్ని వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మించారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్‌పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ భారీగా థియేటర్లలో విడుదల చేశారు. ఈ చిత్రంలో అఖిల్ రాజ్, తేజస్వినీ రావ్‌తో పాటు శివాజి రాజా, చైతు జొన్నలగడ్డ, అనిత చౌదరి, కవిత శ్రీరంగం తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు.





## ఆన్‌లైన్ వేధింపులపై
# సమంత పోరాటం

ప్రముఖ నటి సమంత, మహిళలపై ఆన్‌లైన్‌లో పెరుగుతున్న వేధింపులను ఎదుర్కోవడానికి ముందుకు వచ్చారు. ఈ లక్ష్యంతో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో పనిచేస్తున్న 'యూఎన్ విమెన్ ఇండియా'తో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. మహిళలపై డిజిటల్ ప్రపంచంలో జరుగుతున్న హింసను నివారించేందుకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకూ జరుగనున్న 16 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో తాను పాల్గొంటున్నట్లు సమంత ఇప్పటికే తెలియజేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా తన 37 మిలియన్ల అనుచరులను ఉద్దేశించి మాట్లాడిన ఆమె, ఆన్‌లైన్ వేధింపులపై తన అనుభవాలను వెల్లడించారు. "సోషల్ మీడియాలో అసభ్య వ్యాఖ్యలు, బెదిరింపులు, డీప్ ఫేక్ చిత్రాలు వంటి అనేక రూపాల్లో మహిళలు దాడులకు గురవుతున్నారు. గతంలో ప్రత్యక్షంగా జరిగే ఈ వేధింపులు ఇప్పుడు డిజిటల్ ప్రపంచానికి మారాయి. ఇవి మనసును దెబ్బతీసేలా, ఆత్మవిశ్వాసాన్ని తగ్గించేలా ఉంటాయి," అని సమంత భావోద్వేగంతో తెలిపారు. తాను కూడా ఇలాంటి పరిస్థితులను పలుమార్లు ఎదుర్కొన్నానని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం మహిళల్లో ఆన్‌లైన్ హింసపై అవగాహన పెంపొందించడం అని సమంత వివరించారు. డిజిటల్ వేధింపులను అరికట్టేందుకు మరింత ప్రభావవంతమైన వ్యవస్థలు, కఠినమైన చట్టాలు తప్పనిసరిగా అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. యూఎన్ విమెన్ ఇండియా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగం కావడం తనకు గర్వకారణమని సమంత పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ సినిమా టైటిల్
# డ్రాగన్ కాదా?



టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ – 'కేజీఎఫ్' డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో తెరకెక్కుతున్న సినిమా 'డ్రాగన్ '. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ పాన్-ఇండియా మూవీపై సినీ వర్గాల్లో భారీ హైప్ క్రియేట్ అయింది. ఈ మూవీలో 'కాంతార' బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ఫస్ట్ లుక్‌లు అభిమానుల్లో అంచనాలను ఆకాశానికి చేరాయి. అయితే, ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ కు 'డ్రాగన్' అనే పేరు ఫైనల్ కాలేదని నిర్మాతలు చెప్పడం హాట్ టాపిక్ గా మారింది. ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ చ%చీ=%31. ప్రస్తుతం వర్కింగ్ టైటిల్ 'డ్రాగన్' అనే పేరు పెట్టారు. ఈ సినిమా 2024 చివర్లో అధికారికంగా అనౌన్స్ అయినప్పటికీ, ప్రిత్విరాజ్ సుకుమారన్, రాజమౌళి వంటి వాళ్లు 'డ్రాగన్' అని పలు సందర్భాల్లో ప్రస్తావించడంతో ఆ పేరే ఫైనల్ అన్న అభిప్రాయం ఏర్పడింది. దీంతో యాక్షన్, మాస్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులను థియేటర్లలో కట్టిపడేస్తుందని ఇండస్ట్రీలో గట్టి నమ్మకం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ మూవీ టైటిల్ ఫైనల్ కాలేదని నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్ స్పష్టం చేశారు.తాజాగా నిర్మాత మైత్రి రవి ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.." 'డ్రాగన్' కేవలం టెంటేటివ్ టైటిల్స్‌లో ఒకటి మాత్రమే. ఇంకా చాలా ఆప్షన్స్ పరిశీలిస్తున్నాం. మూవీ స్కేల్, ఎన్టీఆర్ క్యారెక్టర్ డిమాండ్‌కు తగ్గట్టు అంతర్జాతీయ స్థాయి టైటిల్ ఫిక్స్ చేస్తాం" అని తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జోరుగా సాగుతోంది. ఆఫ్రికా షెడ్యూల్ పూర్తయిన తర్వాత ఆఫ్రికాలో భారీ షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. 2026లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎన్టీఆర్ కెరీర్‌లో ఇది ఒక యూనివర్సల్ బ్లాక్‌బస్టర్ అవుతుందని టాలీవుడ్ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.అయితే ఇప్పుడు మూవీ నిర్మాతల కామెంట్స్‌తో ఇంతకీ సినిమా టైటిల్ ఏంటీ? అనే చర్చ మొదలైంది.

ఇండస్ట్రీలో ఏ విషయం దాచాలని ప్రయత్నించినా.. బయటపడ కుండా కాపాడటం చాలా కష్టం. ముఖ్యంగా మూవీ అప్డేట్స్, టైటిల్స్ విషయంలో మూవీ మేకర్స్ ఎంత జాగ్రత్త పడినా.. ఎప్పుడో ఒక్కసారి బయటపడుతునే ఉంటాయి. గతంలో కొరటాల శివ – మెగాస్టార్ చిరంజీవి కాంబో మూవీ ఆచార్య సినిమా టైటిల్‌ను, అధికారికంగా ప్రకటించే ముందే చిరంజీవి స్వయంగా ఒక ఈవెంట్‌లో పొరపాటున బయటపెట్టారు. వెంటనే సారీ చెప్పినా, అప్పటినుంచి "మెగా లీక్స్" అనే పదం ఇండస్ట్రీలో బాగా ప్రాచుర్యం పొందింది.

# ఆస్కార్ రేసులో మహావతార్ నరసింహా..!



సినీ ప్రపంచంలో సంచలనాన్ని రేపిన యానిమేషన్ చిత్రం 'మహావతార్ నరసింహ' విడుదలైన సమయంలో,భారత్‌లో యానిమేషన్ సినిమాలు పెద్దగా ఆదరణ పొందవని భావన ఉండేది. అయితే ఆ అంచనాలను పూర్తిగా తారుమారు చేస్తూ ఈ చిత్రం అద్భుతమైన విజయాన్ని అందుకుంది. అశ్విన్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీని హెూంబలే సంస్థ సుమారు రూ.40 కోట్ల బడ్జెట్‌తో నిర్మించింది. థియేటర్లకు వచ్చిన వెంటనే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకున్న ఈ సినిమా, దేశవ్యాప్తంగా భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. దీర్ఘకాలిక ప్రదర్శనలో రూ.325 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి అనేక రికార్డులను తిరగరాసింది. ఇప్పటికే తనదైన మార్క్ వేసుకున్న 'మహావతార్ నరసింహ' ఇప్పుడు మరో అరుదైన ఘనతను అందుకుంది। అదే ఆస్కార్ రేసులో ప్రవేశించడం. ఇటీవల ప్రకటించిన ఆస్కార్ ప్రాథమిక జాబితాలో ఈ చిత్రానికి స్థానం దక్కింది. యానిమేషన్ విభాగంలో మొత్తం 35 చిత్రాలు నామినేషన్ కోసం పోటీపడుతున్నాయి. ఆ జాబితాలో 'మహావతార్ నరసింహ' కూడా ఉండటం గర్వకారణం. ఈ 35 చిత్రాల్లోంచి ఒక్కటిని అధికారిక నామినేషన్ కోసం ఎంపిక చేస్తారు. ఆ ఎంపికలో 'మహావతార్' నిలిస్తే, ఇండియా నుంచి ఆస్కార్ నామినేషన్‌కు ఎంపికైన తొలి యానిమేషన్ చిత్రం అనే చరిత్ర సృష్టిస్తుంది. అంతేకాక, నామినేషన్ దశను దాటితే, అవార్డు అందుకునే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## రామ్‌ను లవ్ యూ అనేసిన భాగ్యశ్రీ

ఇక రెండ్రోజుల క్రితం విశాఖపట్నంలో జరిగిన ఆంధ్రా కింగ్ తాలూకా మ్యూజిక్ కాన్సర్ట్‌లో భాగ్యశ్రీ మాట్లాడుతూ.. రామ్‌పై ప్రశంసల వర్షం కురిపించింది. మీరు కింగ్ ఆఫ్ హార్ట్స్... ఐ లవ్ యూ అంటూ అందరిముందు ఓపెన్ అయ్యింది. దాంతో భాగ్యశ్రీ – రామ్‌ల మధ్య ఏదో జరుగుతుందని జనాలు ఫిక్స్ అయ్యారు. ఇంత జరుగుతున్నా రామ్ వైపు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం కూడా అనేక అనుమానాలకు తావిచ్చింది. తాజాగా భాగ్యశ్రీ భోర్సేతో ప్రేమాయణంపై రామ్ పోతినేని స్పందించారు. ఆంధ్రా కింగ్ తాలూకా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఛానెల్‌తో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 16 ఏళ్లకే కెరీర్ ప్రారంభించారు, చాలామంది హీరోయిన్స్‌తో వర్క్ చేశారు. ఇప్పటి వరకు మీ గురించి ఒక్క రూమర్ లేదు.. కానీ ఈ ఫిల్మ్‌కు ఎందుకో రూమర్స్ బయటికొచ్చాయని ఓ విలేకరి ప్రశ్నించారు. దీనికి రామ్ స్పందిస్తూ.. ఈ సినిమాకు పాట రాసినప్పటి నుంచి ఇది స్టార్ట్ అయ్యింది. లేకపోతే ఎందుకు స్టార్ట్ అవుతుంది. ఇప్పటి వరకు పాట రాయలేదు, ఫస్ట్ టైం పాట రాశా. ఈ సాంగ్ రాసేసరికి హీరోయిన్ ఎంపిక కూడా జరగలేదని రామ్ తెలిపారు. దాంతో భాగ్యశ్రీ భోర్సేతో తాను డేటింగ్ చేస్తున్నట్లుగా వస్తున్న ఊహాగానాలకు రామ్ పోతినేని చెక్ పెట్టినట్లయ్యింది. కాగా కెరీర్‌లో చాలా మంది హీరోయిన్లతో వర్క్ చేసినప్పటికీ రామ్ గురించి పెద్దగా ఎలాంటి రూమర్స్ రాలేదు. అలాంటిది భాగ్యశ్రీ భోర్సేతో ఆయన డేటింగ్ చేస్తు న్నాడంటూ వార్తలు రావడం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. దీనికి కారణాలు లేకపోలేదు. రామ్, భాగ్యశ్రీలు పోస్ట్ చేసిన ఫోటోలు, వీడియోలలో బ్యాక్‌గ్రౌండ్, వస్తువులు ఒకేలా ఉండటంతో వీరిద్దరి మధ్య ఏదో జరుగుతుందన్న రూమర్స్‌కు బలం చేకూరేలా చేశాయి.



ఇక ఎన్నడూ లేని విధంగా రామ్ పోతినేని రచయితా మారి ఈ సినిమా కోసం ఓ సాంగ్ కూడా రాశాడు. ఇది భాగ్యశ్రీని ఉద్దేశించి రాసినదేనని గాసిప్స్ వైరల్ అయ్యాయి.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**